


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 135 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం - 05 - జులై - 2026 | వెల రూ. 5 /-

# రాజకీయాల్లో 20 ఏళ్లు

## - భావోద్వేగ పోస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

రాజకీయాల్లో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి

మిడ్డిల్ రేవంత్ రెడ్డి నుంచి రేవంతన్నగా తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న సీఎం

తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా పనిచేస్తానని హామీ

తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

నేటి శుభోదయ, హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తు కార్యాచరణను ప్రజలతో పంచుకున్నారు. రెండు దశాబ్దాల క్రితం మిడ్జిల్‌లో 'రేవంత్ రెడ్డి'గా మొదలైన తన ప్రస్థానం, నేడు ప్రజల ఆదరాభిమానాలతో 'రేవంతన్న'గా వారి గుండెల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ అద్భుత ప్రయాణం తన జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయమని అభివర్ణించారు. ఈ 20 ఏళ్ల కాలంలో ప్రతి సంఘర్షణలో, ప్రజల కోసం తాను చేసిన ప్రతి పోరాటంలో అండగా నిలిచిన ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో 'తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడి'గా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అన్నింటికీ మించి 'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని మాట ఇచ్చారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.





## శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ప్రధాని మోదీ

- 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా అధిగమించిందని వెల్లడి
- పశ్చిమాసియా యుద్ధం వల్ల తలెత్తిన సంక్షోభాన్ని వ్యూహాత్మకంగా ఎదుర్కొన్నామని స్పష్టం
- చమురు రంగ కంపెనీలు రూ. 75,000 కోట్లకు పైగా నష్టాలను భరించాయని వెల్లడి
- ఇంధనం అందించే దేశాల సంఖ్యను 40కి పెంచుకున్నామన్న మోదీ

2



## బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తాడు

- బండి భగీరథ్ కేసులో హైకోర్టుకు పోలీసులు

- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడికి బెయిల్ ఇవ్వొద్దన్న పోలీసులు
- హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన దర్యాప్తు అధికారులు
- మైనర్‌ను లొంగదీసుకుని లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు

వివరాలు 2 లో..

## ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు పార్లమెంట్ వర్షాకాలసమావేశాలు

మారుతున్న రాజకీయ సమీకరణాల నడుమ జరగనున్న భేటీ

మహిళా రిజర్వేషన్, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లులు అజెండాలో ఉండే అవకాశం

శివసేన, తృణమూల్ రెబల్ ఎంపీల విలీనంతో ఎన్డీయే బలం పెరిగే ఛాన్స్

తీవ్ర నేరాల్లో జైలుకెళ్తే పదవులు రద్దు చేసే బిల్లును ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

2

## హైదరాబాద్‌లో భారీ మోసం

- కార్ల వ్యాపారం పేరుతో రూ.1.58 కోట్లకు టోపీ!



యూజ్డ్ కార్ల వ్యాపారం పేరుతో భారీ మోసం

కార్స్24 సంస్థతో సంబంధం ఉందని చెప్పి పెట్టుబడులు సేకరణ

వాజిద్ ఖాన్, అతని భార్యపై సీసీఎస్ కేసు

అధిక లాభాల ఆశ చూపి పలువురిని మోసగించినట్లు ఆరోపణలు

2

## హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో విషాదం

- ఆరో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య



మృతుడు ఖమ్మం జిల్లాకు చెందిన అభిరూప్‌గా గుర్తింపు

తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2

## రామ మందిరం తర్వాత బద్రీనాథ్‌లోనూ కానుకల వివాదం

- విచారణకు ఆదేశాలు

- బద్రీనాథ్ ఆలయ కానుకలపై అక్రమాల ఆరోపణలు
- బీకేటీసీ ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు నోటీసులు
- తప్పు తేలితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక
- సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని భక్తులకు విజ్ఞప్తి

2



## కవిత పార్టీకి భారీ షాక్

టీఆర్ఎస్ పేరు మార్చుకోవాల్సిందే అంటూ ఈసీ ఆదేశం

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత పార్టీ ఏర్పాటు
- టీఆర్ఎస్ పేరుతో ఓటర్లలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్న ఈసీ
- 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని ఆదేశం



వివరాలు 2 లో..

# బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తాడు

**- బండి భగీరథ్ కేసులో హైకోర్టుకు పోలీసులు**

**మొదటిపేజీ తరువాయి..**
బండి సాయి భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని తెలంగాణ పోలీసులు హైకోర్టును కోరారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోక్సో కేసులో ఈ మేరకు పోలీసులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసులు తమ అఫిడవిట్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. విజయవర్ధన్ జులై 3న దాఖలు చేసిన కౌంటర్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు. 17 ఏళ్ల బాలికతో పరిచయం పెంచుకున్న భగీరథ్, ఆమెను లోబర్చుకుని 2025 నుంచి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని శ్రీరామ్ గార్డెన్స్, నానక్‌రామ్‌గూడలోని గోల్ఫ్ ఎడ్జ్ అపార్ట్‌మెంట్స్‌లో ఈ ఘటనలు జరిగినట్లు తెలిపారు. ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న భగీరథ్, తాను నిర్దోషినని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను ఈ కేసులో ఇరికించారని ఆరోపిస్తూ రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయస్థానం, తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది.

# హైదరాబాద్‌లో భారీ మోసం

**- కార్ల వ్యాపారం పేరుతో రూ.1.58 కోట్లకు టోపీ!**

**మొదటిపేజీ తరువాయి..**
హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి మోసం వెలుగుచూసింది. సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంలో అధిక లాభాలు చేకూరుస్తామని నమ్మించి, ఓ దంపతులు పలువురి నుంచి సుమారు రూ.1.58 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. కార్స్24 (CARS24) ప్రతినిధులుగా చలామణి అవుతూ ఈ ఘరానా మోసానికి తెరలేపిన నిందితులపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల్లో ఒకరైన రయీస్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ఉదంతం బయటపడింది. నిందితుడైన వాజిద్ అహ్మద్ ఖాన్ తనకు వ్యక్తిగతంగా పరిచయమని, గత నవంబర్‌లో తనను సంప్రదించాడని రయీస్ తెలిపారు. కార్స్24 సంస్థ ద్వారా పాత కార్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని అధిక లాభాలకు విక్రయించవచ్చని, అయితే తన వద్ద సరిపడా పెట్టుబడి లేదని వాజిద్ నమ్మబలికాడు. పెట్టుబడికి పూర్తి భద్రతతో పాటు ఆకర్షణీయమైన లాభాలు వస్తాయని వాజిద్ ఇచ్చిన హామీని నమ్మిన రయీస్, సుమారు రూ.58 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఈ మొత్తాన్ని వాజిద్‌తో పాటు అతని భార్యకు చెందిన బ్యాంకు ఖాతాలకు వివిధ విడతల్లో బదిలీ చేసినట్లు రయీస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రయీస్‌తో పాటు అతని స్నేహితులు, ఇతర పరిచయస్తుల నుంచి కూడా నిందితులు ఇదే పద్ధతిలో భారీగా పెట్టుబడులు సేకరించారు. బాధితులందరి నుంచి వసూలు చేసిన మొత్తం రూ.1.58 కోట్లు దాటినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో విషాదం

**- ఆరో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య**

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విషాదం చోటుచేసుకుంది. శనివారం ఓ భవనం ఆరో అంతస్తు నుంచి దూకి 20 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడిని ఖమ్మం జిల్లాకు చెందిన అభిరూప్‌గా పోలీసులు గుర్తించారు. శనివారం క్యాంపస్‌లోని ఓ భవనంపై నుంచి కిందకు దూకడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న క్యాంపస్ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన అభిరూప్ ట్రిపుల్ ఐటీలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతను గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఒకవైపు చదువు ఒత్తిడి, మరోవైపు అనారోగ్య సమస్యలు తోడవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆరో అంతస్తు నుంచి దూకడంతో తీవ్ర గాయాలపాలై అభిరూప్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# కవిత పార్టీకి భారీ షాక్

**టీఆర్ఎస్ పేరు మార్చుకోవాల్సిందే అంటూ ఈసీ ఆదేశం**

**మొదటిపేజీ తరువాయి..** కల్వకుంట్ల కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' పేరుపై కేంద్ర ఎన్నికల సంఘం (ECI) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పేరును మార్చుకోవాల్సిందేనని స్పష్టం చేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ కవితకు అధికారిక లేఖ రాశారు. కవిత తన కొత్త పార్టీని 'తెలంగాణ రక్షణ సేన' పేరిట రిజిస్ట్రేషన్ కోసం ఈసీకి దరఖాస్తు చేసుకుంది. అయితే, గతంలో కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి సంక్షిప్త నామం కారణంగా ఈ పేరు ఓటర్లలో గందరగోళం సృష్టించే అవకాశం ఉందని ఈసీ అభిప్రాయపడింది. దీంతో పార్టీ పేరు మార్చాలని ఆదేశించింది. రాబోయే 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని కవితకు ప్రధాన ఎన్నికల కమిషనర్ సూచించారు. లేకపోతే పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మూసివేస్తామని హెచ్చరించారు. ఈ పేరుపై బీఆర్ఎస్‌తో పాటు వివిధ వర్గాల నుంచి ఈసీకి భారీగా అభ్యంతరాలు, ఫిర్యాదులు వచ్చాయి. మహారాష్ట్రలోని మరో సంస్థ కూడా ఇదే పేరుకు దరఖాస్తు చేసుకోవడం వివాదాన్ని మరింత సంక్లిష్టం చేసింది. గతంలో కేసీఆర్ పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సమితి' (TRS)గా ప్రారంభమై ఆ తర్వాత 'భారత్ రాష్ట్ర సమితి' (BRS)గా మారింది. ఇప్పుడు కవిత మళ్లీ అదే TRS సంక్షిప్త నామంతో కొత్త పార్టీని ఏర్పాటు చేయడంపై పలువరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈసీ లేఖపై కవిత ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం - ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..**
పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా అధిగమించిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. సరైన సమయంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, వ్యూహాత్మక ప్రణాళికలు మరియు పటిష్ఠమైన దౌత్యం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. శనివారం రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో ఒక భారీ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "నవ భారత సంకల్పం, కృషితో 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని మనం అధిగమించాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల్లో ఇంధన సరఫరాకు తీవ్ర విఘాతం ఏర్పడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి, జాతీయ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దౌత్య సంబంధాల ద్వారా చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఇంధన సంక్షోభం తలెత్తిన సమయంలో వినియోగదారులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు రూ. 75,000 కోట్లకు పైగా నష్టాలను భరించాయని, ప్రభుత్వం వారికి పూర్తి అండగా నిలిచిందని ప్రధాని వివరించారు. దౌత్యపరమైన చొరవతో, మనకు ఇంధనం అందించే దేశాల సంఖ్యను 25 నుంచి 40కి పెంచుకున్నామని, దీనివల్ల దేశంలో ఎక్కడా కొరత ఏర్పడకుండా చూడగలిగామని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నేతలు ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రభుత్వం తెరవెనుక చేసిన కృషి చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఈ విజయం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిదర్శనమని ఆయన కొనియాడారు.

# ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి..** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జులై 20వ తేదీ నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతాయని ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచడానికి ఆమోదం తెలిపారని రిజిజు వివరించారు. మొత్తం నాలుగు వారాల పాటు జరిగే ఈ సెషన్‌లో 19 రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈసారి వర్షాకాల సమావేశాలు మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో వాడీవేడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రతిపక్ష కూటమిలో నెలకొన్న విభేదాలు, అధికార ఎన్డీయే బలాన్ని పెంచే పరిణామాలు ఈ సెషన్‌పై ప్రభావం చూపనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది రెబల్ ఎంపీలు ఎన్‌సీపీఐలో విలీనం కావడం, ఉద్ధవ్ ఠాకరే వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరడం వంటి అంశాలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పరిణామాలతో పార్లమెంటులో ఎన్డీయే బలం మరింత పెరగనుండగా, విపక్ష 'ఇండియా' కూటమి బలహీనపడనుందని అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ టీవీకేతో పొత్తు పెట్టుకోవడంతో డీఎంకే తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు కాంగ్రెస్ సభ్యులతో సంబంధం లేకుండా ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కోరుతూ డీఎంకే ఇప్పటికే స్పీకర్‌కు లేఖ రాసింది. ఈ పరిణామాలన్నీ సభలో ప్రతిపక్షాల ఐక్యతపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.

## రామ మందిరం తర్వాత బద్రీనాథ్‌లోనూ
# కానుకల వివాదం

**- విచారణకు ఆదేశాలు**

**మొదటిపేజీ తరువాయి..** అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన వేళ.. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ఆలయంలోనూ ఇలాంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. శ్రీ బద్రీనాథ్ ధామ్‌లో భక్తులు సమర్పించిన కానుకల నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుండటంతో బద్రీనాథ్-కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) అధికారిక విచారణకు ఆదేశించింది. బీకేటీసీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరినట్లు చెప్పారు. విచారణలో ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హేమంత్ ద్వివేది స్పష్టం చేశారు. విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ణయాలకు రావద్దని, సోషల్ మీడియాలో వస్తున్న నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మొద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తన వ్యక్తిగత కార్యదర్శిగా ఒక ఉద్యోగి పనిచేస్తున్నాడనే ప్రచారాన్ని కూడా హేమంత్ ఖండించారు. తనకు వ్యక్తిగత కార్యదర్శి ఎవరూ లేరని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఆలయ కమిటీలో సాధారణ ఉద్యోగి మాత్రమేనని తెలిపారు. గత ముగ్గురు అధ్యక్షుల హయాంలోనూ అదే ఉద్యోగి విధులు నిర్వహించాడని చెప్పారు. విచారణ నివేదిక వచ్చిన తర్వాతే ఆరోపణల్లో నిజానిజాలు వెల్లడవుతాయన్నారు. దాని ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకుంటామని బీకేటీసీ స్పష్టం చేసింది.

# తెలంగాణ... పాక్, శ్రీలంకలా దివాలా తీస్తుంది

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బండి సంజయ్ ఫైర్**

**నేటి శుభోదయ, డెస్క్ :** తెలంగాణను అప్పుల కుప్పగా మార్చడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా లేదు అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలో ఈరోజు పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తూ ఏకంగా రూ.10 లక్షల కోట్ల మేర అప్పుల భారాన్ని సామాన్యుడి నెత్తిన రుద్దారని దుయ్యబట్టారు. ఈ తరహా బాధ్యతారాహిత్యమైన ధోరణి ఇలాగే కొనసాగితే... భవిష్యత్తులో మన రాష్ట్రం కూడా పాకిస్తాన్, శ్రీలంకల మాదిరి దివాలా తీసే దుస్థితికి చేరుకుంటుందని హెచ్చరించారు. ఈ సంక్షోభం నుంచి



గట్టెక్కి ప్రగతిపథంలో పయనించాలంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రతి చిన్న అభివృద్ధి వెనుక మోదీ సర్కార్ పంపిన నిధులే ఉన్నాయని గుర్తుచేశారు. పల్లెల ప్రగతి కోసం ఢిల్లీ నుంచి నేరుగా వస్తున్న ఆర్థిక సంఘం నిధులను సైతం ఇక్కడి పాలకులు జీతాల చెల్లింపుల కోసం దారిమళ్లిస్తున్నారని సంజయ్ ఆరోపించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలపై కోర్టులకెళ్లడం ఏంటని ప్రశ్నించిన ఆయన... వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి కల్పించి శాశ్వత సంపదను సృష్టిస్తుంటే... దానిపై కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీకి దక్కుతున్న ఆదరణను తట్టుకోలేకనే ప్రతిపక్షాలు ఈర్ష్యతో ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నాయని, కానీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు.

# సంక్షోభంలో టీఎంసీ.. మమతా బెనర్జీ కీలక నిర్ణయం

**నేటి శుభోదయ, డెస్క్ :** పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై పట్టు సాధించేందుకు అధినేత్రి మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను స్వయంగా చేపడుతున్నట్లు ఆమె శనివారం ప్రకటించారు. అంతకుముందే రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న చంద్రికా భట్టాచార్య తన పదవితో పాటు పార్టీలోని అన్ని బాధ్యతలకు రాజీనామా చేశారు. శనివారం మధ్యాహ్నం చంద్రికా భట్టాచార్య తన రాజీనామా లేఖను సమర్పించారు. పార్టీ బ్యాంకు ఖాతాల నిర్వహణ, కేంద్ర ఎన్నికల సంఘం వద్ద పార్టీ ప్రతినిధిగా వ్యవహరించే బాధ్యతల నుంచి కూడా ఆమె తప్పుకున్నారు. కాగా, రాజీనామా అనంతరం ఆమె తిరుగుబాటు వర్గం నేత రితబ్రత బెనర్జీతో సమావేశమైనట్లు సమాచారం. చంద్రికా రాజీనామా అనంతరం ఫేస్‌బుక్ లైవ్ ద్వారా మమతా బెనర్జీ ప్రసంగించారు. కొత్త అధ్యక్షుడిని నియమించడం లేదని, తానే ఆ బాధ్యతలను నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో తన విధేయులైన కునాల్ ఘోష్, మదన్ మిత్రాలను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో పరాజయం పాలైన తర్వాత టీఎంసీలో విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీకి చెందిన 80 మంది ఎమ్మెల్యేలలో ఏకంగా 58 మంది రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గంలో చేరారు. మమత నాయకత్వాన్ని సవాలు చేస్తూ, గత నెలలో ఆమెను జాతీయ అధ్యక్షురాలి పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించి, ఆ స్థానంలో అరూప్ రాయ్‌ను ఎన్నుకున్నారు. ఈ పరిణామాలపై మమత బెనర్జీ తీవ్రంగా స్పందించారు. 'నిజమైన తృణమూల్' అని చెప్పుకోవడం మాని, తిరుగుబాటుదారులు అధికారికంగా బీజేపీలో చేరాలని ఆమె సవాలు విసిరారు. పార్టీ పేరు, గుర్తు, నిధుల కోసమే వారు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. "నా గొంతు నొక్కాలంటే నన్ను చంపాల్సిందే. అవసరమైతే పార్టీ గుర్తును మెడలో వేసుకుని ప్రజల్లోకి వెళతాను" అని ఆమె భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. జూలై 21న నిర్వహించే పార్టీ సంప్రదాయ అమరవీరుల దినోత్సవ ర్యాలీ యథావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా, పార్టీ నియంత్రణపై ఇరు వర్గాల వాదనలను ఎన్నికల సంఘం ప్రస్తుతం పరిశీలిస్తోంది.

## ఎన్యూమరేషన్ ఫారాల భర్తీపై సర్పంచ్ శ్రీనివాస్ సూచనలు

**నిజామాబాద్, నేటి శుభోదయ :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియపై ఈరోజు మాల సంఘం సభ్యులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్పల్లి సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపే విధానం, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, ఓటరు వివరాల నమోదు, వివరాల్లో సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు వంటి అంశాలను సభ్యులకు వివరంగా తెలియజేశారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా సిద్ధం కావడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అర్హత లేని పేర్లను సరిచేసేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ ప్రత్యేక సవరణ



కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## గాడ్కోల్ గ్రామంలో వైభవంగా వెంకటేశ్వర స్వామి పూజలు, అన్నదానం

**నిజామాబాద్, నేటి శుభోదయ :** మండల పరిధిలోని గడ్కోల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం (ఈరోజు) ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామ అభివృద్ధి కమిటీ (VDC) ఆధ్వర్యంలో స్వామి వారికి ఈ ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి అన్న సత్రం వద్ద గ్రామస్తులకు, భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసత్రంలో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గాడ్కోల్ గ్రామ సర్పంచ్ శంకర్ లత గారు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంతోష్ రెడ్డి గారు, ప్రముఖ నాయకులు నందమయ్య గారు, వి.డి.సి సభ్యులు మరియు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లోకకల్యా



ణార్థం మరియు గ్రామ శ్రేయస్సు కోసం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తెలిపారు.

## ఇందల్వాయి వద్ద మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన గౌరవ మంత్రి సీతక్క గారికి ఇందల్వాయి టోల్ గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు మరియు ఇతర ముఖ్య నాయకులు మంత్రి గారికి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. అటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు మంత్రి గారిని కలిసి పలు వినతి పత్రాలను అందజేశారు. మంత్రి గారితో ఫోటోలు దిగేందుకు స్థానికులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరిచారు.



### రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి

ఇందల్వాయి మండలం వెంగళ్ పాడ్ వద్ద శనివారం నాడు పలు రోడ్డు పనులకు గౌరవ మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.ఈ అభివృద్ధి పనులలో భాగంగాడిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ తండా నుంచి వెంగళ్‌పాడు తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అలాగే, కె.కె. తండా నుండి మేఘ్యా నాయక్ తండా రోడ్డు నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ అధికారిక కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారితో పాటు ఇతర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యానికి నిధులు మరింత కేటాయించాలి

**: ప్రముఖ డాక్టర్ అనిమేష్ రెడ్డి, నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, నేటి శుభోదయ :** అందరికీ తక్కువ ఖర్చుతో వైద్య సౌకర్యాలు కల్పించడానికి ఒక సంజీవని లెక్క ఖమ్మం మెడికల్ క్యాంపు నెల నెలా నడుస్తుందని ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ ఎం అనిమేష్ రెడ్డి, సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బివికే కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది రోగులు వచ్చారు. తొలుత డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లకు నాయకులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ అనిమేష్ రెడ్డి, సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవన శైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వాడకం తగ్గించాలి అని కోరారు. ప్రతి రోజూ వ్యాయామం జీవితంలో ఒక భాగం చేసుకోవాలి అని కోరారు.చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇతర ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా బడ్జెట్లో ఆరోగ్య రంగంలో పేద ప్రజలు కోసం నిధులు మరింత పెంచాలని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో ఖమ్మం మెడికల్ క్యాంపు లో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించడానికి భవిష్యత్తు లో తగిన ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలిపారు. తిరిగి వచ్చే నెల ఆగస్టు 1 న ఉచిత మెడికల్ క్యాంపు



వుంటుంది అని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్లు అనిమేష్ రెడ్డి, విష్ణుప్రియ , అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఫైబ్రో స్కాన్, ఈసిజి, థైరాయిడ్ టెస్ట్ లు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వందలాది మంది పేషెంట్లకు ఉచితంగా టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేసి రెండు సార్లు బ్లడ్ టెస్ట్ లు నిర్వహించిన అనంతరం ప్రముఖ డాక్టర్లు చీకటి భారవి, రావిళ్ళ రంజిత్, గడిపూడి రాజేష్, యలమద్ది వినీషా , పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు పర్యవేక్షణలో మెడికల్ చెకప్ చేసి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ , బోడపట్ల సుదర్శన్, పారుపల్లి అరుణ కుమారి, పి. శివనారాయణ, జె వెంకన్న బాబు, వాసిరెడ్డి వీరభద్రం, ఎస్ కే అఫ్జల్ , పగడాల నాగేశ్వరరావు , పి ప్రమీల , విజయలక్ష్మి , సీతా, రామశేఖరం తదితరులు పాల్గొన్నారు.

## SIR పై అవగాహన కల్పించిన తహశీల్దార్



**నిజామాబాద్, నేటి శుభోదయ :** సిరికొండలో పింఛన్ల పంపిణీ సందర్భంగా ఓటర్ జాబితా ప్రత్యేక సమీక్ష (ఎస్ఎస్ఆర్) ఫారాల ప్రాముఖ్యతపై వృద్ధులు, మహిళలకు తహశీల్దార్ ఆర్.రవీంద్రరావు అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా పూర్తి వివరాలతో ఎస్ఎస్ఆర్ ఫారాన్ని నింపి, వీలైనంత త్వరగా సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఓటు విషయంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### సిరికొండలో ఓటర్లకు 'బీఎల్ఓ'ల ప్రత్యేక సాయం

సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో SIR ఫారాలు నింపడంలో ఇబ్బందులు పడుతున్న వారికి బీఎల్ఓలు ప్రత్యేక సహాయం అందిస్తున్నారు. ఫారాలు స్వయంగా నింపలేని వారికి పూర్తి సహకారం అందిస్తూ వివరాలను నమోదు చేస్తున్నారు. ఓటర్లు తమకు అందించిన ఎస్ఐఆర్ ఫారంతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, అవసరమైన పత్రాలను వెంట తెచ్చుకోవాలని జీపీఓ మాణిక్యం తెలిపారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై ఆర్ఐ విజయలక్ష్మి ఫీల్డ్ విజిట్బీఎల్వోలకు యాప్ వినియోగంపై సూచనలు.. పనితీరుపై సమీక్ష



**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆర్ఐ విజయలక్ష్మి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించి, బీఎల్వోలకు ఎస్ఐఆర్ యాప్ వినియోగ విధానం, ఇంటింటి సర్వే నిర్వహణ, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసే విధానాలపై అవగాహన కల్పించారు. దరఖాస్తుల పరిశీలనలో పాటించాల్సిన నిబంధనలను వివరించి, ప్రతి ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం బీఎల్వోలు నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు జామ మాధవి, జట్టూరి మంజుల, కారోబార్ శ్రీను తదితరులు పాల్గొని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే, యాప్ వినియోగం, ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియపై ఆర్ఐ విజయలక్ష్మి కి వివరాలు అందించారు.

## మా 'లంచ్' మేమే తెచ్చుకుంటాం

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వ కేబినేట్ నిర్ణయాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నిర్ణయం ఉపాధ్యాయుల గౌరవాన్ని తగ్గించేదిగా వుందని,సమాజంలో టీచర్లంటే చిన్నచూపు ఏర్పడే ప్రమాదముందని సంఘాలు పేర్కొన్నాయి. విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యతను పెంచాలని,వంట వర్కర్ల వేతనాలు పెంచి సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తున్నాయి. పెరిగిన గుడ్డు ధరకు అనుగుణంగా గౌరవ వేతనం పెంచాలని, కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని పునసమీక్ష చేయాలని కోరాయి. టీయస్ ఎస్టీయూ, యూటియఫ్,టీపీటియఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి.

## ఇల్లందులో 43 వసంతాలు పూర్తిచేసుకున్న జర్నలిజం

**ఖమ్మం, నేటి శుభోదయ :**
సింగరేణి బొగ్గుగనులకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి చెందిన ఇల్లందులో పాత్రికేయ రంగానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. పాత్రికేయ రంగంలో గత 43 సంవత్సరాల చరిత్ర ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. 1984లో ఇక్కడ ఐదుగురు జర్నలిస్టులుగా పని చేశారు. 'ఈనాడు'కు కస్తూరి లక్ష్మీనరసింహం, 'ఇండియన్ ఎక్స్ప్రెస్' 'ఆంధ్రప్రభ'లకు ఎస్ వి సూర్యనారాయణ, 'ఆంధ్రజ్యోతి' కి ఎం ఎం ప్రకాష్ రావు, 'విశాలాంధ్ర'కు వి పోశం, 'ప్రజాశక్తి'కి వై వినయ్ కుమార్ విలేఖరులుగా పనిచేశారు. అప్పటి పాత్రికేయరంగానికి సంబంధించిన విశేషాలను సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేశారు. ఆ రోజుల్లో ఇల్లందుకు విజయవాడ నుండి ఆంగ్ల దినపత్రిక 'ఇండియన్ ఎక్స్ప్రెస్' ఐదు తెలుగు దినపత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర, ప్రజాశక్తి వచ్చేవి. అన్ని పత్రికలకు ప్రచురణ కేంద్రంగా విజయవాడ ఉండేది. విలేఖరులు సేకరించిన వార్తలను పోస్ట్ ఆఫీస్ ద్వారా పత్రికాకార్యాలయాలకు పంపేవారు. ముఖ్యమైన వార్తలను 'ప్రెస్టెలిగ్రామ్' ద్వారా పంపించేవారు. తెలుగు దినపత్రికలతో పాటు ఆ రోజుల్లో ఇండియన్ ఎక్స్ప్రెస్ ఇక్కడ విశేష ఆదరణ పొందింది. ప్రభుత్వ మరియు సింగరేణి అధికారులు, కళాశాల లెక్చరర్లు, విద్యావంతులు ఈ పత్రికను ఎక్కువగా చదివేవారు. తెలుగు మాతృభాష కానీ వారికి ఇండియన్ ఎక్స్ప్రెస్ ఎంతో ఉపయోగపడేది. తరువాత ఆంధ్రపత్రిక, డెక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, జనత, ఉదయం పత్రికలు ఇక్కడికి వచ్చాయి. దేశ విదేశాల విశేషాలు తెలుసుకోవడానికి వార్తా పత్రికలే ప్రధాన ఆధారంగా ఉండేవి. విలేఖరులు స్వయంగా వెళ్లి వార్తలను సేకరించేవారు. సింగరేణి వార్తలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. పాత్రికేయులకు విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు ఉండేవి కావు. పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రజలు విశ్వసించి ప్రోత్సహించేవారు. ఎంతో బాధ్యతాయుతమైన వృత్తిగా భావించి పాత్రికేయులు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, అంకితభావంతో తమ విధులను నిర్వర్తించేవారు. పరిణామ క్రమంలో ఇక్కడ పాఠకులసంఖ్యతో పాటు పాత్రికేయులసంఖ్యా పెరిగింది. అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికిపుచ్చుకుని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ పత్రికలు, ఛానెళ్లకు చాలా మంది రిపోర్టర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిష్పక్షపాతంగా, అంకితభావంతో, నిజాయితీగా పనిచేస్తూ పత్రికారంగానికే వన్నె తెచ్చిన జర్నలిస్టుల సేవలకుగాను వారి మెడలో ఒక అభినందన మందార మాల వేయాలని అభిప్రాయపడుతూ అప్పటి పాత్రికేయరంగానికి చెందిన జ్ఞాపకాలను సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ నెమరువేసుకున్నారు.

## కేయూ దూరవిద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, నేటి శుభోదయ :**
కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్ లైన్ ఎడ్యుకేషన్ (గతంలో ఎస్ డి ఎల్ సి ఈ) లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి గోపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఏ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బీబిఏ, బి ఎస్ సి మ్యాథ్స్, బ్యాచలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పిజి కోర్సుల్లో ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్ మెంట్, సోషియాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్ మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎం కామ్, ఎమ్మెస్సీ మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, డిప్లమా కోర్సుల తో పాటు మొత్తం 43 కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 25 వ తేదీ వరకు స్థానిక అధ్యయన కేంద్రంలో ప్రవేశ దరఖాస్తులు పొందాలని పేర్కొన్నారు. వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 8008811998 ను, కేయూ దూరవిద్య కేంద్రం వెబ్ సైట్ ఎస్ డి ఎల్ సి ఈ కేయూ. కో.ఇన్ లో సంప్రదించాలని గోపి వివరించారు. యు జి సి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డ్, ఆన్లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, యూనివర్సిటీ చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆదర్శనీయం



**హైదరాబాద్, నేటి శుభోదయ :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారంతో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం కేవలం ఒక నాయకుడి ప్రయాణం మాత్రమే కాకుండా, ప్రజల ఆశయాలు, సమస్యలు, తెలంగాణ హక్కుల కోసం సాగిన నిరంతర పోరాట గాథగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల మధ్య నుంచే ఎదిగి, ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటూ తనదైన రాజకీయ ముద్ర వేసుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి నిలిచారని కొనియాడారు.రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదురైనా ఎప్పుడూ వెనుకడుగు వేయకుండా ప్రజా ప్రయోజనాల కోసం అంకితభావంతో ముందుకు సాగారని, అదే నిబద్ధత ఆయనను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి చేర్చిందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ఆయన చూపుతున్న నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు.ఇరవై ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నట్లే, భవిష్యత్తులోనూ మరింత విశ్వాసాన్ని పొందుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని, తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు.

## తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తొలి అమరడు దొడ్డికొమరయ్య స్ఫూర్తితో పోరాడుదాం

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తొలి అమరడు దొడ్డికొమరయ్య స్ఫూర్తితో పోరాడుదామని సిపిఐ( ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ పిలుపును ఇచ్చారు.సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ, వర్ధంతిని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ( ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: ఎట్టి, బానిసత్వం, భూమి కోసం, భుక్తి కోసం, సాగిన తెలంగాణ సాయుధరైతంగా పోరాటంలో కామ్రేడు దొడ్డి కొమరయ్య ముందు భాగంలో నిలిచి పోరాడిన వీర యోధుడన్నారు. 4వేల మంది అమరులు అయ్యారని, 3వేల గ్రామాలు విముక్తి అయ్యాయని, 10లక్షల ఎకరాలను పంచిన గొప్ప కమ్యూనిస్ట్ ఉద్యమం లో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముందు భాగంలో నిలిచాడు అన్నారు. కామ్రేడ్ దొడ్డికొమరయ్య అమరత్వం స్ఫూర్తితో సాయుధారైతంగా పోరాటం మరింత ఉధృతం అయింది అన్నారు. భూమి పోరాటం లో గుత్పల సంఘము పెట్టి ప్రజల్ని కూడా చైతన్యం పోరాడిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీది అన్నారు. కొందరు మత



వాదులు విశాల మైన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటాన్ని వక్రీకరించి మత ఘర్షణల పోరాటంగా చిత్రకరించే కుట్రలకు పునుకుంటుందన్నారు అన్నారు. వారి కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది అన్నారు. కామ్రేడ్: దొడ్డికొమరయ్య స్ఫూర్తిని చాటడమంటే బలమైనపోరాటాలను చేపట్టి, ఉద్యమాలను నిర్మించడమేనన్నారు.కార్యక్రమంలో సిపిఐ( ఎం. ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ అధ్యక్షత జరిగింది డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, ఎం సాయరెడ్డి, బి బాబన్న, బి కిశోర్, ఎం అనీష్, మండల నాయకులు ఎస్ కిశోర్, జి బాల్ రెడ్డి, జి ఎర్రన్న, ఒ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా ప్రభుత్వం ప్రవేశపెట్టాలి

**కామేపల్లి, నేటి శుభోదయ :**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాయిధరైతాంగ పోరాటానికి రక్త తర్పణం చేసి అంకురార్పణ చేసిన దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట స్ఫూర్తిగా నిలిచిపోయారని, వారి జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియడం కోసం విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, మరియు ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ పైన దొడ్డి కొమరయ్య80 వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు తో పాటు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నాటి నైజాం పరిపాలనకు, వెట్టి చాకిరి నిర్మూలనకు, అరాచకాలు సృష్టిస్తున్న రజాకార్ల పాలనకు విసునూరు దేశముఖ్ రామచంద్ర రెడ్డి దొరల పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ఎర్ర జెండా నీడలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి దొరల గడీలను బద్దలు కొట్టే క్రమంలో తుపాకీ తూటాలకు బలి అయిన దొడ్డి కొమరయ్య ఈనాటి ప్రతి ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణను గుర్తుచేసుకున్నప్పుడల్లా మొట్టమొదట దొడ్డి కొమరయ్యను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలందరికీ ఉందని, ఈ విషయం భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ అన్నారు. తెలంగాణ



పోరాటంలో అగ్ర భాగాన నిలిచి ప్రాణాలు త్యాగం చేసిన యాదవులకు జనాభా నిష్పత్తిలో రాజకీయప్రాతినిధ్యం కల్పించకపోవడం దురదృష్టకరమని, యాదవులు, కురుమలు వర్గాలు, రాజకీయాలకతీతంగా ఐక్యమైతే ఏదైనా సాధించుకోవచ్చని, మన హక్కుల్ని మనం సాధించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, కొమ్మినేపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లిఖార్జున రావు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు,శీలం పుల్లయ్య వాకదాని కోటేశ్వరరావు, పొదిలి భూపతి యాదవ్, పాటిబండ్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, బాధవత్. నాగరాజు దేరంగుల తిరపయ్య, వాకదానివల రాజు యాదవ్, జలగం శ్రీను,మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బొమ్మగాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అమూల్యమైనది

### : ఎమ్మార్వో రాజేందర్ రెడ్డి

**కేశంపేట, నేటి శుభోదయ :** కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో రాజేందర్ రెడ్డి ఫీల్డ్ విజిట్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ఆయన సూచించారు. బీఎల్వోలు ఇంటింటికీ అందిస్తున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాన్ని జాగ్రత్తగా, పూర్తి వివరాలతో నింపి వారికి అందజేయాలని కోరారు.దేశంలో ఎక్కడ నివసించినా ఒక వ్యక్తికి ఒకే ఓటు మాత్రమే ఉండాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. సరైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,, “ఒకటే దేశం – ఒకటే ఓటు” అనే భావనతో ప్రతి పౌరుడు ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొనాలని అన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో




ఆర్ఐ చెన్నకేశవులు, జీపీఓ గిరీష్, గ్రామ నాయకులు సాజిత్, లకాకుల రాజు, బీఎల్వోలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాకునూరు యువకుడి అపూర్వ విజయం.. అనురాగ్ యూనివర్సిటీ టాపర్‌గా గోల్డ్ మెడల్ సొంతం

**ఖమ్మం, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన సీమల శ్రీనివాసులు కుమారుడు సీమల మనోజ్ విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచి అనురాగ్ యూనివర్సిటీ నిర్వహించిన కాన్వొకేషన్ కార్యక్రమంలో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి అరుదైన ఘనత సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రంతో పాటు రూ.10,000 నగదు బహుమతిని ప్రముఖ విద్యావేత్త, యూనివర్సిటీ ఛైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మనోజ్ సాధించిన ఈ విజయం గ్రామానికే కాకుండా కేశంపేట మండలానికి కూడా గర్వకారణంగా నిలిచింది. ఆయన కృషి, పట్టుదల, క్రమశిక్షణకు ఈ అవార్డు నిదర్శనమని అధ్యాపకులు కొనియాడారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, యువత మనోజ్‌ను ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరా




లను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.

## మౌనంగా భరించొద్దు... మూత్రాశయ, పెల్విక్ ఫ్లోర్ సమస్యలకు చికిత్స ఉంది



**హైదరాబాద్, నేటి శుభోదయ :** వయసు పెరిగేకొద్దీ మహిళల్లో కనిపించే మూత్రాశయ, పెల్విక్ ఫ్లోర్ సంబంధిత సమస్యలను మౌనంగా భరించకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని అపోలో ఆస్పత్రుల నిపుణులు సూచించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రుల ప్రాంగణంలో శనివారం "ఏజింగ్ విత్ కాన్ఫిడెన్స్ – సొల్యూషన్స్ ఫర్ బ్లాడర్ అండ్ పెల్విక్ ఫ్లోర్ ప్రాబ్లమ్స్" పేరుతో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వృద్ధ మహిళలు, వారి కుటుంబ సభ్యులు, సంరక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మూత్రం అదుపులో లేకపోవడం (యూరినరీ ఇన్‌కాంటినెన్స్), పెల్విక్ అవయవాలు జారిపోవడం (పెల్విక్ ఆర్గన్ ప్రోలాప్స్), మూత్రాశయ ఆరోగ్యం, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, పెల్విక్ ఫ్లోర్ కండరాల బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణులు అవగాహన కల్పించారు. పాల్గొన్న వారికి ఉచితంగా బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ), రక్తపోటు, రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించడంతో పాటు ఫిజియోథెరపీ ప్రదర్శనలు, సందేహ నివృత్తి కార్యక్రమాలు నిర్వహించారు.యూరోగైనకాలజీ విభాగానికి చెందిన డా. నిర్మల పాపల్కర్, డా. శ్రీజ గుర్రాల, జీరియాట్రిక్ మెడిసిన్ నిపుణురాలు డా. ధర్షిత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. న్యూరాలజీ, రుమటాలజీ, కార్డియాలజీ విభాగాల నిపుణులు కూడా పాల్గొని వృద్ధ మహిళల ఆరోగ్యానికి బహుళ విభాగాల సమన్వయ చికిత్స అవసరాన్ని వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళలు మూత్రం లీక్ కావడం, పెల్విక్ ఫ్లోర్ సమస్యలు, మూత్రాశయ ఇబ్బందుల గురించి తొలిసారిగా బహిరంగంగా తమ అనుభవాలను పంచుకోవడం విశేషంగా నిలిచింది. సిగ్గు, సామాజిక అపోహలు, అవగాహన లోపం కారణంగా చాలా మంది మహిళలు చికిత్స ఆలస్యం చేస్తున్నారని వైద్యులు తెలిపారు. అనామక ప్రశ్నోత్తర కార్యక్రమం ద్వారా మహిళలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించారు.పెల్విక్ ఫ్లోర్, మూత్రాశయ సమస్యలు వృద్ధాప్యంలో సహజమని భావించి నిర్లక్ష్యం చేయరాదని, ప్రారంభ దశలోనే నిర్ధారణ, ఫిజియోథెరపీ, జీవనశైలి మార్పులు, ఆధునిక వైద్య చికిత్సలతో ఈ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని నిపుణులు వివరించారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ తెలుగు రాష్ట్రాల సీఈఓ శ్రీ తేజస్వి రావు వీరేపల్లి మాట్లాడుతూ, మహిళల్లో ఇలాంటి సమస్యలపై ఉన్న మౌనాన్ని చెరిపివేయడం, అవగాహన పెంచడం, ప్రారంభ దశలోనే వైద్య సేవలు అందుకునేలా ప్రోత్సహించడం కోసం అపోలో ఆస్పత్రులు నిరంతరం ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో, ఆరోగ్యంగా వృద్ధాప్యాన్ని గడపాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీనివాస చారికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళి



**సంగారెడ్డి , నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీనివాస చారి ఈరోజు ఉదయం స్వర్గస్తులయ్యారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెంటనే సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డు, సాయిబాబా కామన్, పాత ఇంటి వద్దకు చేరుకుని శ్రీనివాస చారి గారి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం దుఃఖసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు చేసిన కృషిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్మరించుకున్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, నిబద్ధత, కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుబంధం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి, సంగారెడ్డి పట్టణానికి తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ కౌన్సిలర్ జీవీ శ్రీనివాస్, చేర్యాల ప్రభాకర్, కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి పీ. నర్సింలు, కౌన్సిలర్ జలేందర్, శ్రవణ్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని శ్రీనివాస చారి గారికి నివాళులర్పించారు.

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో 12వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిన పులిమామిడి రాజు



**సంగారెడ్డి , నేటి శుభోదయ :**
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డును అన్ని రంగాల్లో పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి మమత రాజు తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.12వ వార్డులో తాగునీటి సరఫరా, అంతర్గత సీసీ రోడ్లు, యూడీసీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి విద్యుత్ దీపాలు, ఐమాక్స్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమస్యను గుర్తించి దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ప్రజల సహకారంతో 12వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సూచనలు, సలహాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.12వ వార్డు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తామని, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గన్న మార్గదర్శకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పులిమామిడి మమత రాజు స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ వైద్యం ప్రసాద్, గణేష్, 12వ వార్డు ప్రజలు జబ్బార్, ఫహీం, చోటు, రాము, అనిల్, గుణాకర్, పాశ పటేల్, రామ స్వామి, రాఘవేందర్, పోల గణేష్, సోమ శంకర్, గోనె క్రిష్ణ, చింతకింది హన్మంతు మొదలగు వారు పాల్గొన్నారు.

## కుల్కచర్ల పీఏసీఎస్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం



**వికారాబాద్ , నేటి శుభోదయ :**
రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్ బొలుసాని భీంరెడ్డి స్పష్టం చేశారు. సహకార సంఘం రైతులకు అండగా నిలిచి సమర్థవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు.కుల్కచర్ల పీఏసీఎస్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బొలుసాని భీంరెడ్డి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, ఎల్పటి అశోక్ కుమార్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్లు కూడా తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రైతు సంక్షేమం కోసం సహకార సంఘం కీలక పాత్ర పోషించాలని, రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా కృషి చేయాలని సూచించారు. రైతుల అభ్యున్నతికి సంఘం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కుల్కచర్ల మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 12వ వార్డులో SIR సర్వే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**- బాలికల పాఠశాలను సందర్శించిన ఆడిటర్**



**సంగారెడ్డి , నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న SIR (సర్) కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. పులిమామిడి రాజు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ఎన్యూమరేషన్ ఫామ్స్ అందరికి అందుతున్నాయా అన్న సమాచారాన్ని బి ఎల్ ఓలకు బిఎల్ఎ లకు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తాను కూడా వారితో కలిసి వార్డు ప్రజలకు ఎన్యూమరేషన్ ఫామ్స్ స్వయంగా అందజేశారు. ఇట్టి ప్రాముఖ్యతను 12వ వార్డు ప్రజలకు వివరిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారులకు చేరేలా SIR సర్వే ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు అధికారులకు పూర్తిగా సహకరించి సర్ (SIR) ను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. మీకు ఇచ్చిన ఫామ్స్ ను జాగ్రత్తగా తప్పులు లేకుండా నింపి మీకు అందించిన బిఎల్ఓలకు అందించి రిటర్న్ ఫామ్ ను తీసుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా ఫామ్స్ నింపడానికి ఇబ్బందిగా ఉంటే, వారికి నింపడానికి ప్రతేక బృందాన్ని పి ఎమ్ ఆర్ గణేష్ మండపంలో జులై 10వ తేది నుండి ఏర్పాటు చేస్తానని ప్రజలకు తెలియపరిచారు. ఫారంలు నింపే విషయంలో ఎవ్వరు ఇబ్బంది పడొద్దని ఇట్టి విషయాన్ని 12వ వార్డు ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## SIR లో ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు పిలుపు



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత ధ్రువ పత్రాలతో కలిసి ఈ నెల 31లోగా బీఎల్వోలకు సమర్పించాలని తహశీల్దార్ టి.శాంత సూచించారు.2002 జనవరి 1కు ముందు ఓటరుగా నమోదైన వారందరూ తప్పనిసరిగా ఫారం సమర్పించాలని తెలిపారు. ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు ఉంటే వాటిని కూడా నమోదు చేయాలని సూచించారు.అంతే కాకుండా ధర్పల్లి గ్రామ ప్రజలకు ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను ఆదివారం ఉదయం 10:00 గంటలకు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్యూమరేషన్ ఫారాలను నింపడం కోసం తహసీల్దార్ గారు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం గారి ఆధ్వర్యంలో ఫారాలను నింపడానికి వాలంటీర్స్ వాళ్ళను పెట్టడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమంలో ధర్పల్లి ప్రజలందరూ పాల్గొనవలసినదిగా కోరడం జరుగుతుంది.

## టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మహా సభలను విజయవంతం చేయాలి




**సంగారెడ్డి , నేటి శుభోదయ :** ఈనెల తొమ్మిదో తేదీ రోజు సంగారెడ్డిలో టి యు డబ్ల్యూ (ఐ జె యు) జిల్లా మహాసభలు విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశాన్ని సదాశివపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బసవ సేవా సదన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో జర్నలిస్టులను తరలించి విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూరు మండలం నాచారం ప్రాథమికోన్నత  పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల శ్రేయస్సు కొరకు 10 సైకిళ్లను శనివారం ఎంఈఓ ఎన్ వాసవి దేవి చేతుల మీదిగా వితరణగా అందజేశారు. గంగుల నాచారం, కాలనీ నాచారం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలోని విద్యార్థులు కాలినడకన రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఇబ్బందుల దృష్ట్యా హెచ్ఎం నల్లపు  రామకృష్ణ  ఉపాధ్యాయులు  సొంత  డబ్బులతో  రూ 60 వేల తో సైకిళ్లను కొనుగోలు చేసి బాల బాలికలకు  అందజేశారు. సొంత డబ్బులతో విద్యార్థులకు సైకిళ్లు బహుకరించిన హెచ్ ఎం, ఉపాధ్యాయులను ఎం ఈ ఓ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టి జి టి టి ఎఫ్ మండల అధ్యక్షుడు హతిరాం, విద్యా కమిటీ చైర్మన్ డి లక్ష్మి , ఉపాధ్యాయులు లలిత, ప్రసాద్, నరసింహారావు పాల్గొన్నారు.

## ఓట్ల తొలిగింపు కాకుండా అప్రమతంగా ఉండాలి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** సర్ కార్యక్రమంలో ఓట్ల తొలిగింపు కాకుండా బీఎన్ఏ లు అప్రమతంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి  సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ లో రేషన్ దుకాణం దూరం కావటంతో వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె సుప్రజ లు మంత్రి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి కాలనీ కి షిఫ్ట్ చేశారు. కాలనీ తో నూతనంగా ఏర్పాటు చేసిన దుకాణం ను శనివారం ప్రారంభించారు. కాలనీ వాసులు మంత్రి చిత్ర పటం కు పంచామృతములతో అభిషేకం చేశారు. కాలనీ లో మంచినీటి కొరత తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. రూ.50 లక్షలతో వాటర్ ట్యాంక్ మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే పనులు చేపడతారన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్ కార్యక్రమంలో ప్రతీ బీఎన్ఏ లు విధిగా పాల్గొనాలని సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడ పోకూడదన్నారు. సరీ కార్యక్రమం పై ప్రతీ ఓటరు ను కలిసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, బచ్చలకూరి నాగరాజు, అంజిని, బొడ్డు బొందయ్య, వెంకన్న, రాయపూడి నవీన్, పసుపులేటి శ్రీలత, యడవల్లి నాగరాజు, మన్నె నరేష్, కడియాల నరేష్, ఏడకొండలు, పసుపులేటి ఉపేందర్,నల్లాని మల్లిఖార్జునరావు, వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## కిండర్‌బాట్స్  రోబోటిక్స్ ప్రీ స్కూల్ ప్రారంభించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి , నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతదేశపు తొలి ఏఐ మరియు రోబోటిక్స్ ప్రీ స్కూల్ కిండర్‌బాట్స్  తన కొత్త బ్రాంచ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ స్కూల్ డైరెక్టర్ సందీప్ ను  ప్రశంసించడం జరిగింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆధునిక బాల్య విద్యను పట్టణంలోని చిన్నారులకు అందించడమే లక్ష్యంగా ఈ ప్రీ స్కూల్ ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని అన్నారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ 2 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించిన ఈ ప్రీ స్కూల్‌లో ఏఐ & రోబోటిక్స్ లెర్నింగ్, ఎస్ టీ ఈ ఎమ్ ఎడ్యుకేషన్, ఆటల ద్వారా అభ్యాసం ఎయిర్ కండీషన్డ్ క్లాస్‌రూమ్స్, ఆకర్షణీయమైన థీమాటిక్ క్లాస్‌రూమ్ డిజైన్స్ వంటి సదుపాయాలతో సురక్షితమైన, ఆనందకరమైన వాతావరణంలో విద్య అందించబడుతుందని,చిన్నారుల్లో  సృజనాత్మకత,  కమ్యూనికేషన్  నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, విమర్శనాత్మక ఆలోచన మరియు సమస్యల పరిష్కార సామర్థ్యాలను చిన్న వయస్సు నుండే పెంపొందించే విధంగా ప్రత్యేకమైన కరికులమ్ రూపొందించబదన్నారు. ఒత్తిడి లేని విద్య అందించడమే కిండర్‌బాట్స్ లక్ష్యమని, ఆనందకరమైన అభ్యాసాన్ని ఆధునిక టెక్నాలజీతో కలిపి పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం చేస్తామని తెలిపారు. ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్‌కేజీ మరియు యూకేజీ తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అడ్మిషన్స్ వివరాలకు మ్యానేజింగ్ డైరెక్టర్ జీర్లపల్లి సందీప్ మరియు స్వాతి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు, చింత సాయినాథ్, 23వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి కోదూరి శరత్ చంద్ర, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చాట్ల సిద్దన్న, మండల అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్.

## రైతు భరోసా సంబరాలు



**సంగారెడ్డి , నేటి శుభోదయ :** శనివారం రోజున సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో రైతు భరోసా డబ్బులు వేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గార్ల కి చిత్రపటానికి  పాలాభిషేకం చేసి మిఠాయి పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశివపేట బ్లాక్ అధ్యక్షులు చాట్ల సిద్దన్న గారు,మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్ గారు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ గారు, సర్పంచులు మాచిరెడ్డిపల్లి సర్పంచ్ మోహన్ గౌడ్, ఎంకేపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, పొట్టి పల్లి సర్పంచ్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, యూసుఫ్, ఉప సర్పంచ్ మహేందర్, మాజీ సర్పంచ్ ఏటిగడ్డ సంగం నర్సింలు, మాజీ వెంకటాపూర్ కృష్ణ, మాజీకోఆప్షన్ ఖలీల్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ గౌడ్, బస్వరాజ్, మల్లేశం, పోచయ్య, లక్ష్మణ్, విజయ్ కుమార్, ప్రేమనందం, శ్రీకాంత్, శ్రీకాంత్, మల్లయ్య, లక్ష్మయ్య, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 18,19వ తేదీల్లో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయండి




**ఖమ్మం, నేటి శుభోదయ :** రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో గిరిజన దివాసీల సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని జూలై 18,19వ తేదీల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం బాణోతు రాంబాబు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమయంలో గిరిజన సమాఖ్య జిల్లా ఇన్చార్జి మహ్మద్ మౌలానా, రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ హాజరై మాట్లాడుతూ. ఆదివాసీ, గిరిజన, ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదని కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తుందనీ, రాష్ట్ర ప్రభుత్వం అణిచివేస్తుందని గిరిజన, ఆదివాసీల హక్కులను పరిరక్షంచడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు మిగులు భూములకు పట్టాలు ఇవ్వాలని గత ప్రభుత్వ హయాంలో మంజూరైన లబ్దిదారులకు ట్రైకార్ లోన్లకు బడ్జెట్ కేటాయించి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 18 19వ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేదర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బానోతు జగ్నాధం , గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు బాణోతు భరత్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా నర్సింహా, దుంగ్రోతు శేఖర్, కంపా అమరయ్య, గుగులోతు శ్రీను , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుకాచారం లో విద్యా ప్రవేశ్ ప్రారంభం



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** మండలం లోని కట్టుకాచారం పాఠశాల లో శనివారం విద్యా ప్రవేశ్ కార్యక్రమం ను మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల అంటే భయం పోగొట్టి ఆడుతూ, పాడుతూ బడికి అలవాటు చేసే కార్యక్రమం ను కొత్తగా ప్రవేశపెట్టిందన్నారు: 12 వారాల పాటు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. పిల్లల శారీరక, మానసిక వికాసం, సామాజిక భావోద్వేగం, ఎదుగుదల, ఆరోగ్యం, పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారని తెలిపారు. పుస్తకాలతో పని లేకుండా మూడు నెలల పాటు ఇండోర్, అవుట్ డోర్ ఆటలు, బొమ్మలు గీయటం, మట్టితో వస్తువులు తయారు చేయించటం, చిన్న చిన్న కథలు చెప్పటం వంటి వాటి ద్వారా పిల్లలను భాగస్వామ్యులను చేయనున్నట్లు తెలిపారు. విద్యా ప్రవేశ్ కార్యక్రమంప్రారంభం కు అవసరమైన మెటిరియల్ ను అందించిన ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాసు, ఉపాధ్యాయులు కళ్యాణి, సురేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్పాట్ కౌన్సెలింగ్ – జూలై 6న నిర్వహణ

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (TGSWREIS) ఆధ్వర్యంలో 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించిన TGSWREIS-2026 అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి 2026 జూలై 6న జిల్లా స్థాయిలో స్పాట్ కౌన్సెలింగ్★ నిర్వహించనున్నట్లుతెలంగాణ గురుకులాల తల్లి తండ్రుల కమిటి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నక్క రాజేందర్ తెలిపారు అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత జిల్లా కేంద్రాల్లో నిర్వహించే స్పాట్ కౌన్సెలింగ్‌కు అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై ప్రవేశ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు






## దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం , నేటి శుభోదయ :** తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగినందుకు దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ పై చర్యలు తీసుకుని, రూ 35 లక్షలు ఇప్పించాలని భాదితులు వేడుకున్నారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రఘునాధపాలెం మండలం జింకల తండా కు చెందిన బాణోత్ వాణి, బాణోత్ వెంకట్ మాట్లాడుతూ తమ మాతృమూర్తి బాణోత్ పద్మ వద్ద ఖమ్మం గొల్లగూడెం రోడ్ లో ఉంటున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ రూ 35 లక్షలు అప్పు తీసుకున్నాడని తెలిపారు. రమేష్ సొంత తమ్ముడు కావడంతో తమ అమ్మ మధ్యవర్తిగా ఉండి కొంతమంది నుండి రమేష్ కు అప్పు ఇప్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా రమేష్ తప్పించుకుని తిరుగుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో గట్టిగా అడిగినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని కబురు చేయడంతో జూన్ 27న వెళ్లగా మా వద్ద ఉన్న ప్రాంసరి నోట్లు చింపేసి బెదిరించాడని, దీనిపై నిలదీయడంతో తమపై దాడి చేసారని వాణి ఆవేదన వ్యక్తం చేసారు. పురుగుల మందు తాగి చావాలంటూ డబ్బాను మా అమ్మపైకి




విసిరేసి దుర్భాషలాడాడని తెలిపారు. మనస్తాపం చెందిన మా అమ్మ పద్మ పురుగు మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసామని , వారం రోజులైనా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. తమపై దాడి చేసిన రమేష్ పై చర్యలు తీసుకుని, అప్పుగా తీసుకున్న 35 లక్షలను ఇప్పించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు

## పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి : సీఎస్ సంజయ్ జాజు

**ఖమ్మం, నేటి శుభోదయ :** పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించా మన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలోని పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మున్నేరు, పాలేరు, వైరా ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలకు తగినంత నీరు అందుబాటులో ఉందని తెలిపారు. సాగునీటి పరంగా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన ఒకరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, డెంగ్యూ,







మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రధానంగా పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో మాత్రమే కొన్ని కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. వరదల సన్నద్ధతపై ఇప్పటికే పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే వెంటనే స్పందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని కోరినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల కోసం జిల్లాలో రెండు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులు పద్ధతులు మార్చుకొని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే స్పందించి దానికి తగ్గట్టు పనులు చేయాలని అధికారులు తమ పరిధిలో ఉన్నవి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం : ప్రధాని మోదీ



**ఖమ్మం, నేటి శుభోదయ :** రాజస్థాన్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు అ ందుతున్నాయ ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. జోధ్‌పూర్‌లో కొత్త విమానాశ్రయాన్ని ప్రార ంభించిన ట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమస్యలను వేగంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్యాస్‌కు సంబంధించిన సమస్యను కేవలం ఏడు రోజుల్లోనే పరిష్కరించామని ప్రధాని తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ఎరువుల ధరలు భారీగా పెరిగాయని, యూరియా బస్తా ధర రూ.3 వేల వరకు చేరిందని పేర్కొన్నారు. అయినప్పటికీ రైతులపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం రాయితీలు అందిస్తూ దేశంలో యూరియా బస్తాను సుమారు రూ.300కే అందిస్తోందని చెప్పారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశీయంగా యూరియా ఉత్పత్తిని గణనీయంగా పెంచామని ప్రధాని మోదీ వెల్లడించారు. వ్యవసాయ రంగానికి అండగా నిలవడంతో పాటు రైతుల ఆదాయం పెంచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

## ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్ బ్యాగుల పంపిణీ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు లహరి నవీన్ రెడ్డి




**నిజామాబాద్, నేటి శుభోదయ :** యాచారం మండలం కేంద్రంలో మొండి గౌరెల్లి, గ్రామం లోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ పాఠశాల బ్యాగులు ఘనంగా పంపిణీ చేసిన మన జననేత ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఎల్లవేళలా తోడుంటానని అండగా నిలవడం జరిగింది,ఇంకా ముందు ముందు ఎన్నో కార్యక్రమం చేస్తామని తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ,గ్రామ సర్పంచ్ కొరన్ రమాదేవి,గ్రామ ఉప సర్పంచ్ బండే కుమార్ , గ్రామాల వార్డు సభ్యులు, ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు,వివిధ విద్యార్థులు, పాల్గొన్నారు

## PACS లో అంతర్జాతీయ సహకార సంఘం వారోత్సవాలు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** హోస్నజీపేట్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా శనివారం సహకార జెండాను చైర్మన్ వెంకంగారి జనార్ధన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార స్ఫూర్తిని బలోపేతం చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి రాములు, సీఈవో గంగా నర్సయ్య, డైరెక్టర్లు సుభాష్, మోహన్, ధర్మేష్, నరేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ



**వైరా, నేటి శుభోదయ :** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అధ్యక్షుడు కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద ఉన్నటువంటి ఎంపీపీస్ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల సభ్యులకు చింతోజు నాగేశ్వరరావు, తిరుపతి శీను ఆర్థిక సహకారంతో గతంలో దత్తత తీసుకున్నటువంటి శ్యామల ధార్మిక బండారు మహిమ మనిషి విద్యార్థులకు నోట్ బుక్స్, ఇతర రాత సామగ్రి అందించారు . అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరగా పలువురు లయన్ సభ్యులు జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేంద్రరావు, నూకల ప్రసాదు , చెరుకూరి శ్రీనివాసరావు , కొమిరిశెట్టి శ్రీధర్ అబ్బూరి రమేష్, గజ్జల కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం హనుమంతరావు, అహల్య సలీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్,తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళ శిశు సంక్షేమం,గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు.రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణానికి,అలాగే కే.కే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ.2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహ భవన సముదాయం,కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంత్రితో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ....మారుమూల గిరిజన తండాలు,గ్రామాలలో అభివృద్ధి పనులలో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ....విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు.పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు.ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో గిరిజన తండాలు,ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.కాగా,ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్థానిక ప్రజలు,గిరిజనులు మంత్రికి ఘన స్వాగతం పలికి,ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కళాశాల విద్యార్థినులతో కలిసి సంప్రదాయ గిరిజన నృత్యంలో మంత్రి పాల్గొన్నారు.అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,అదనపు కలెక్టర్ భుజంగ రావు,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,తిర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్&బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ–వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు.బోనకల్–ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్&బీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా ప్రారంభమైన..

## సుంకిరెడ్డి - మెగా ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు..





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో..ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో..తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఐదవ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ – సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఐక్యత ఆరోగ్య భరోసా"కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నాలుగు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులైన శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త భాగస్వామ్యంలో విజయవంతంగా నిర్వహించామని,ఇప్పుడు ఐదవ శిబిరాన్ని తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొంటూ,కంటి చూపు భగవంతుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని, చిన్నచిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని,అందుకే ప్రతి ఒక్కరూ ముందస్తుగా కంటి పరీక్షలు చేయించుకుని ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు,ఈ శిబిరంలో మొదటి రోజు 500 మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించగా..300 పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా,166 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది,మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీలకై పేషెంట్ల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందిఉచిత కంటి పరీక్షలు,ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు,కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్న వారికి ఇక్కడే ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్‌లో పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు,ఇప్పటి వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 569 మంది నిరుపేద కుటుంబాలకు చెందన పేషెంట్లకు ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు,10 వేల మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు,ప్రజల ఆరోగ్యమే తమకు అత్యంత ప్రాధాన్యమని,భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు... గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజా సేవను చేతల్లో చూపిస్తున్న నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని కొనియాడారు,వందలాది మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు, వేలాది మందికి ఉచిత కంటి అద్దాలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు,శిబిరానికి తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు,వైద్యుల బృందం పేషెంట్లను పరీక్షించి అవసరమైన వారికి ఉచిత అద్దాలు అందించగా, శస్త్రచికిత్స అవసరమైన వారిని ఉచిత ఆపరేషన్ కోసం నమోదు చేశారు,ఈ కార్యక్రమంలో..శంకర నేత్రాలయ ఎన్ ఆర్ ఐ సభ్యులు నారాయణ రెడ్డి ,స్థానిక ఎంపీడీఓ ఎం.సీతారావమ్మ,స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్ లు భారతమ్మ,అనిత శ్రీనివాస్,జంగమ్మ బాలస్వామి,నిర్మల శ్రీశైలం, కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ లు ఈశ్వర్ ముదిరాజ్, విజయ్ కుమార్ గుప్తా,రమేష్ యాదవ్,నరసింహ,రమేష్ నాయక్,గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా,మాజీ సర్పంచ్ లు వెంకట్రాం రెడ్డి,అనురాధ నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు డేవిడ్,అనిల్,రవీంద్ర రెడ్డి లతో పాటు వైద్యులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జీవితంలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా, నేటి శుభోదయ :** ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చారవాణి ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సేవ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన కొనసాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రతి పదవిని ప్రజా సేవకు వేదికగా మలుచుకుంటూ ప్రజలవిశ్వాసాన్నిసంపాదించుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకుసాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఆదివాసీలు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ అభివృద్ధికికొత్తదిశనునిర్దేశిస్తున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, సంక్షేమం – అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమం త్రి నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా సేవలో రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆకాంక్షించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**కూసుమంచి, నేటి శుభోదయ :**
ఉపాధ్యాయులకు భోజనాలు, టిఫిన్లు అందిస్తామని ప్రకటించడం కంటే, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంపైనే ప్రభుత్వం దృష్టి సారించాలని పీఆర్టీయూ కూసుమంచి మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు అన్నారు.పీఆర్టీయూ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెంబర్‌షిప్ అండ్ జనరల్ ఫండ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే ప్రకటించి అమలు చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన అన్ని పెండింగ్ బకాయిలను ఆలస్యం చేయకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతన హెల్త్ స్కీమ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేసి, రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉపాధ్యాయులు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు పొందేలా హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలని కోరారు.ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ను రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) ను అమలు చేయాలని అన్నారు. అలాగే ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్



నిర్వహించి, దసరా లోపు ప్రమోషన్లతో కూడిన బదిలీలను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సంఘటిత శక్తితోనే ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి ఉపాధ్యాయుడు పీఆర్టీయూ సభ్యత్వం తీసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, మండల బాధ్యులు శ్రీరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు అన్న, అక్క టీచింగ్ మెంటార్ షిప్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వం ఈ వార్షిక విద్యా సంవత్సరం లో డిగ్రీ విద్యార్థులకు వినూత్నంగా అన్న-అక్క మెంటార్ షిప్ టీచింగ్, లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినదని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారని వెల్లడించారు. ఇందులో భాగంగా తమ కళాశాల లో ఐదవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు మొదటి విడత లో 350మంది ఆర్టీఫిసియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ లో శిక్షణ పొందారని, ఎంపిక చేసిన 59 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ ను బోధించడమే అన్న-అక్క కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు డా.పి.సర్వేశ్వరరావు,డా.డి.శ్రీనివాస్,డా.పి.వేణుమాధవ్, తొలుత హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో శిక్షణ పొందారని తెలిపారు.అనంతరం కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు మాస్టర్ ట్రైనర్స్ గా శిక్షణా అంశాలను బోధించారని



తెలిపారు. విద్యార్థులుగా విడతలవారీగా 30 గంటలు, సెప్టెంబర్ 5వరకు బోధిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.కె.నాగేశ్వరరావు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, సంఘం ప్రముఖులు మెట్టు శ్రీనివాస్,రమేష్ హజారి తదితరులతో కలిసి నూతన వధూవరులు శ్రీవాణి-అభినవ్ రెడ్డిలకు తమ ఆశీస్సులు అందజేశారు.ప్రముఖ వ్యాపారవేత్త కూసం శ్రీనివాసులు కూతురు శ్రీవాణి పెళ్లి హైదరాబాద్ వాస్తవ్యులు శీలం కన్నారెడ్డి-నిర్మల దంపతుల కుమారుడు అభినవ్ రెడ్డితో వరంగల్ హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు కిషన్,ఎల్.రమణ,పుటం పురుషోత్తమ రావు,మెట్టు శ్రీనివాస్,రమేష్ హజారీ తదితర ప్రముఖులు హాజరై



అక్షింతలు వేసి నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# నిబద్ధత, నిజాయితీతో ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడు రోశయ్య : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.శనివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య గుంటూరు లో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు.1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య, మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు-భవనాలు, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు అనేక కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, నైపుణ్యం ప్రత్యేక గుర్తింపును



తీసుకొచ్చిందన్నారు. 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రోశయ్య, అనంతరం 2011 ఆగస్టు 31న తమిళనాడు గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి, 2016 ఆగస్టు 30 వరకు ఆ పదవిలో విశిష్ట సేవలందించారని కలెక్టర్ తెలిపారు. రోశయ్య నిరాడంబర జీవన విధానం, పరిపాలనా అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న కలెక్టర్, ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయింపు



**వైరా, నేటి శుభోదయ :**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డుకు చెందిన లబ్ధిదారులు కురిచేటి పద్మ , కోట అనితలకు ఇందిరమ్మ గృహ నంబర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కాపా చంద్రకళ అధికారికంగా జారీ చేశారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ మోరే శ్రీకాంత్, ఎస్ఐ వెంకట్రావు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా మున్సిపాలిటీ కృషి చేస్తుందని చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మైలారం ప్రైమరీ స్కూల్లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పరిధిలోని ఓపెన్ కాస్ట్ (జేవీఆర్ ఓసీపి), సైలో బంకర్ కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నేతలు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వారిని కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్యకలాపాల వల్ల క్షేత్రస్థాయిలో ఉత్పన్నమవుతున్న పలు ప్రధాన సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.నివాస ప్రాంతాలకు అత్యంత సమీపంలో సైలో బంకర్ ఉండటం వల్ల ఎన్టీఆర్ నగర్, కిష్టారం తదితర ప్రాంతాలను దట్టమైన బొగ్గు ధూళి కమ్మేస్తోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం కాలుష్యం పీల్చడం వల్ల స్థానికులు ఆస్తమా, టీబీ, న్యుమోకోనియోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఇన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ సత్తుపల్లిలో కనీసం ఒక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రి లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.ఓపెన్ కాస్ట్ గనుల్లో జరిపే భారీ బ్లాస్టింగ్ ప్రకంపనలకు రేజర్ల, కిష్టారం, సత్తుపల్లి శివారు ప్రాంతాల్లో వందలాది పేదల ఇళ్ల గోడలు బీటలు వారుతున్నాయని మంత్రికి వివరించారు. అలాగే, ఓబీ డంప్‌ల నుంచి మట్టి, బొగ్గు ధూళి ఎగిరి పడటంతో కిరణజన్య సంయోగక్రియ జరగక పామాయిల్, వరి, మామిడి రైతుల పంటల దిగుబడి దారుణంగా పడిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వందల మీటర్ల లోతులో తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటడమే కాకుండా, ఫ్లోరైడ్, హెవీ మెటల్స్‌తో కలుషితం అవుతున్నాయని తెలిపారు. అడవులను నరికివేసిన సింగరేణి యాజమాన్యం, దానికి ప్రత్యామ్నాయంగా గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమై పర్యావరణానికి విఘాతం కలిగిస్తోందన్నారు.భూములు కోల్పోయిన కొమ్మేపల్లి, కిష్టారం తదితర గ్రామాల రైతులకు పూర్తిస్థాయి పునరావాసం దక్కలేదని, కాలుష్యం భరిస్తున్న సత్తుపల్లి యువతకు కాకుండా కాంట్రాక్ట్ పనుల్లో బయటి ప్రాంతాల వారికి అవకాశాలు ఇస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా, సత్తుపల్లిలో మౌలిక సదుపాయాల కోసం వెచ్చించాల్సిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాలకు దారి మళ్లిస్తున్నారని ఆక్షేపించారు. భారీ డంపర్లు, లారీల రాకపోకలతో సత్తుపల్లి - కొత్తగూడెం ప్రధాన రహదారి ధ్వంసమై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణనష్టం వాటిల్లుతోందని గుర్తుచేశారు.ఈ క్షేత్రస్థాయి వాస్తవాలను, సత్తుపల్లి ప్రజల దయనీయ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, సింగరేణి సీఎండీ, ఉన్నతాధికారులతో తక్షణమే సమీక్ష నిర్వహించాలని నేతలు కోరారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, నిర్వాసితులకు సత్వర న్యాయం జరిగేలా, అలాగే డీఎంఎఫ్ నిధులు స్థానికులకే దక్కేలా అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని మంత్రి కిషన్ రెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చదువు మన తోడుంటే ఏదైనా సాధించవచ్చు - కౌన్సిలర్ లైశేట్టి రజిత-రాజు



**మంథని, నేటి శుభోదయ :** చదువు మన తోడుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని మంథని మున్సిపల్ కౌన్సిలర్ లైశేట్టి రజిత- రాజు పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల(బాలురు)లో ఆరవ తరగతి విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ లైశేట్టి రజిత రాజు బోర్డు బహుకరించారు. పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి, ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ రజిత రాజు బోర్డును విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రజిత-రాజు మాట్లాడుతూ ... విద్యార్థులు కష్టపడి జీవితంలో పైకి రావాలని సూచించారు. గురువులు చెప్పిన మాటలు వింటూ పాఠశాలకు, తమ ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని తెలిపారు. చదువు విలువ తెలుసు కాబట్టి విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సోషల్ వెల్ఫేర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకులాలు అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. గురుకులంలో విద్యను ఎంతో చక్కగా అందిస్తున్నారని, ఇక్కడ వసతులు కూడా విద్యార్థులకు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులంతా బోర్డును బహుకరించినందుకు కౌన్సిలర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ రజిత దంపతులను ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు వనిత, లింగయ్య, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధనే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ శ్రీ జినుకుంట్ల చంద్రశేఖర్ గారు కీలక ముందడుగు వేశారు.శనివారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని, అలాగే గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారిని స్వయంగా కలిసి సర్పంచ్ వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కి ఆయన కూలంకషంగా వివరించారు.గ్రామ చరిత్రలో సరికొత్త మైలురాయి:గట్టు ఇప్పలపల్లి గ్రామ చరిత్రలో ఒక సర్పంచ్ నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడం ఇదే మొట్టమొదటిసారి.గ్రామ ప్రథమ పౌరుడు చంద్రశేఖర్ నేరుగా ముఖ్యమంత్రిని కలిసి గ్రామం తరఫున గళం విప్పడం పట్ల గట్టు ఇప్పలపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇది గ్రామ ప్రజలందరూ ఎంతో గర్వించదగ్గ విషయమని స్థానికులు కొనియాడారు. సర్పంచ్ చొరవతో గట్టు ఇప్పలపల్లి త్వరలోనే మండల కేంద్రంగా మారుతుందని, ప్రత్యేక నిధులతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఫార్మసిటీ భూముల కోర్టు కేసు తీర్పు రాలే రైతుల జోలికి రావద్దు



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
యాచారం మండలంలో శనివారం మేడిపల్లి నక్కత గ్రామంలోఫార్మాసిటీ భూములలో కోర్టు కేసులో ఉన్న భూముల్లో కూడా రావద్దని పంటలు వేసిన రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ పంటలు ధ్వంసం చేయొద్దని అలాగే భూమి తీసుకున్న రైతుకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇండ్ల స్థల సర్టిఫికెట్లు రైతు పొలాల్లో ఉన్నటువంటి బోర్లని చెట్లకుని బ్రల షెడ్లకుని కొల్లపారాలకునీ బెనిఫిట్స్ అందించాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కి వివరించి చెబుతున్న సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ సిపిఎం మేడిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిలు గడ్డం కుమార్ , వడ్డమాని భూషణ్ వార్డు మెంబర్లు అండేకార్ అనిల్ వంగూరి జంగయ్య మనోహర మాజీ ఉపసర్పంచ్ సిందం కృష్ణ మాజీ వార్డు సభ్యుడు కలకొండ కృష్ణ.రవి రైతులు గ్రామ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు తదితరులు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై రౌండ్ టేబుల్ సమావేశం విజయ వంతం



**ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లా, ఖమ్మం నియోజకవర్గంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎం ఎల్ సి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం సరిగమ ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎం ఎల్ సి తాత మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులు. ప్రపంచంలో ఎక్కడైనా వాటి బాధ్యత ప్రభుత్వానిదే.ఉన్నత విద్యలో కళాశాలల ఏర్పాటుకు, సీట్ల పెంపుదలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రధాన కారణమైంది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం, అనంతరం 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిరాటంకంగా అమలు చేసింది. కేసీఆర్ హయాంలో ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలను అదే ఏడాదిలో చెల్లించేవారని, రాష్ట్ర విభజన సమయంలో వచ్చిన రూ.2 వేల కోట్ల బకాయిలను కూడా తెలంగాణ ప్రభుత్వం చెల్లించిందన్నారు.కరోనా సమయంలో ఆదాయం తగ్గినా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒక్కరోజు కూడా ఆగలేదని గుర్తుచేశారు.ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి మంచి పథకాలను కొనసాగిస్తామని కేసీఆర్ స్పష్టంగా చెప్పి అమలు చేశారని అన్నారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఇబ్బంది పడకుండా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.పిల్లల భవిష్యత్తుతో ముడిపడిన పథకంపై ఎలాంటి ఆంక్షలు విధించలేదన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో కేవలం రూ.600 కోట్లే విడుదల చేసి, కోర్టులు, యాజమాన్యాల ఒత్తిడితో మాత్రమే కొంత చెల్లించిందని విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యార్థుల సమస్యగా కాకుండా కళాశాలల యాజమాన్యాల సమస్యగా మార్చారని ఆరోపించారు.దసరా, దీపావళి పేరుతో విడతలవారీగా చెల్లింపులు చేసి బోనస్ ఇచ్చినట్లు ప్రచారం చేశారని విమర్శించారు.ప్రశ్నించిన కళాశాలలను ప్రభుత్వం బెదిరిస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ కాలం బకాయిలు చెల్లించమని నిరాకరించడం ప్రభుత్వ బాధ్యత నుంచి తప్పించు కోవడమేనన్నారు.ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అని, గత ప్రభుత్వ బకాయిలు చెల్లించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు.ప్రతి సంవత్సరం రూ.2,500–3,000 కోట్లు విడుదల చేస్తే ఈ సమస్యే ఉండదన్నారు.డబ్బులు లేవని చెప్పే ప్రభుత్వం మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ పేరుతో లక్షల కోట్ల ప్రాజెక్టులు చేపడుతోందని ప్రశ్నించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేయలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు.ప్రభుత్వ కళాశాలలు నిర్మించడంకంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్య అందించడం ప్రభుత్వానికి తక్కువ భారం అని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు.విద్యాశాఖను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకోవడం వెనుక కూడా ఇదే ఉద్దేశమని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఎం ఎల్ సి తాత మధుసూదన్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.విద్యార్థి సంఘాలు, వామపక్షాలు చేపట్టే ఉమ్మడి కార్యాచరణకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ సమస్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుస్తామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎలాంటి పోరాటానికైనా బీఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల ఆందోళనకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.ఈ అంశం రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినది.విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కళాశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు అందరూ ఒకే వేదికపైకి రావడం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికే.బకాయిలు చెల్లించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## భద్రాచలంలో అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

**భద్రాచలం, నేటి శుభోదయ :**
కక్షి దారుల సౌకర్యార్థం భద్రాచలం లో అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలనీ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నీ న్యాయవాదులు కోరారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ జె .శ్రీనివాసరావు ను భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిసి వినతి పత్రం సమర్పించారు. భద్రాచలంలో అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, కోర్టు లో సరిపడా సిబ్బంది నీ నియమించాలని కోరారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్ తెలిపారు. అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు కు చర్ల నుంచి కొత్తగూడెం వెళ్లడానికి కక్ష్మిదారులు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని జడ్జి కి వివరించారు. దీనివల్ల కక్షిదారులకు, న్యాయవాదులకు ఆర్థిక భారం అవుతున్నదని వివరించారు. కక్షి దారులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని న్యాయవాదులు ఆ వినతిపత్రం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పి.వి. కృష్ణమాచారి, భద్రాచల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్, కమిటీ సభ్యులు రావి రామ్ మోహన్ రావు, పేరాల నాగరాజు, ఎస్. కె. అక్తర్, పోకల మోహన్ కృష్ణ పాల్గొన్నారు.



## 31వ వార్డులో మినీ వాకింగ్ పార్క్ ఏర్పాటు చేయాలి

**వికారాబాద్, నేటి శుభోదయ :** పట్టణంలోని 31వ వార్డులో కే. రాజయ్య ఇంటి వెనుక ఉన్న మున్సిపల్ ఖాళీ స్థలం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై చెత్త డంపింగ్ యార్డ్‌గా మారుతోంది. ఒకప్పుడు ఈ ప్రదేశంలో ఉన్న బావి స్థానికులకు తాగునీటి ప్రధాన వనరుగా ఉపయోగపడేది. మిషన్ భగీరథ అమలులోకి వచ్చిన తర్వాత బావి వినియోగం నిలిచిపోవడంతో ఆ ప్రదేశం క్రమంగా నిరుపయోగంగా మారింది.గతంలో మాజీ కౌన్సిలర్ గాయత్రీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో బావి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, వాకింగ్ ట్రాక్ నిర్మించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టినా, అవి పూర్తి స్థాయిలోచేపట్టలేదు మరియు అది ఉపయోగంలోకి రాలేదు. ప్రస్తుతం ట్రాక్ గడ్డితో నిండిపోవడంతో పాటు ఖాళీ స్థలంలో చెత్త వేయడం పెరిగి అస్వచ్ఛత నెలకొంది. దీంతో దుర్వాసన, దోమలు, ఈగలు పెరిగే ప్రమాదం ఉండటంతో పాటు ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ ప్రదేశాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మినీ వాకింగ్ పార్క్‌గా తీర్చిదిద్దాలని 31వ వార్డు ప్రజలు కోరుతున్నారు. బావిని శాశ్వతంగా మూసివేసి, ఆధునిక వాకింగ్ ట్రాక్‌తో పాటు చిన్నపాటి వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటడం, కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయడం, చిన్నారులకు ఆట స్థలం కల్పించడం వంటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.ఇలాంటి పార్క్ ఏర్పాటైతే యువత, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ నడక, వ్యాయామం చేసుకునే అవకాశం లభిస్తుందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇది దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వ్యాయామం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, తమ వార్డులోనే అన్ని వసతులతో కూడిన వాకింగ్ పార్క్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు.పట్టణంలోని కొన్ని వార్డుల్లో ఇలాంటి ఖాళీ స్థలం కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, 31వ వార్డులో ఉన్న ఈ విలువైన ప్రభుత్వ స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. అభివృద్ధి చేయకుండా వదిలేస్తే ఈ ప్రదేశం పూర్తిస్థాయి డంపింగ్ యార్డ్‌గా మారడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలు, తాగుబోతుల అడ్డాగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి ఈ ఖాళీ స్థలాన్ని మినీ వాకింగ్ పార్క్‌గా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని 31వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రదేశం అభివృద్ధి చెందితే పరిసరాల పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు లక్ష్యం



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం అర్బన్ మండల పిఆర్టియు సభ్యత్వ నమోదు లో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు రోటరీ నగర్, బాలాజీ నగర్, పాండురంగాపురం, బల్లేపల్లి, పుట్టకోట, రుద్రంకోట, మల్లెమడుగు, పాఠశాలలను మండల పిఆర్టియు అర్బన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ పర్యటించి ఉపాధ్యాయుల యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బలమైన సంఘం పి ఆర్ టి యు అని, ఇప్పుడు ఉపాధ్యాయుల పొందుతున్న సౌకర్యాలు అన్ని పి ఆర్ టి యు సంఘం ద్వారానే సాధించుకున్నామని, ఉపాధ్యాయులు పిఆర్టియు సంఘాన్ని బలోపేతం చేయాలని, రానున్న రోజుల్లో మెరుగైన పిఆర్సి, డి ఏ లు ఇప్పించుటలో పిఆర్టియు సంఘం ముందు ఉంటుందని, జూలై మాసంలో పదోన్నతులకు తో కూడిన బదిలీలు ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ వర్గం కి ఉన్న ఏకైక ఎమ్మెల్సీ పి ఆర్ టి యు సంఘ సభ్యుడు శ్రీ శ్రీపాల్ రెడ్డి అని, ఉపాధ్యాయ సమస్యలను చట్టసభల్లో ప్రస్తావిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దినేని పాపారావు, మండల అధ్యక్షులు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి దర్గయ్య, ఎం రాములు, కే నాగరాజు, ఏం రంగారావు, అచ్యుతరావు, వివిధ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట విద్యుత్ ఏఈగా విజయ్‌కుమార్ బాధ్యతల స్వీకారం

**శామీర్‌పేట, నేటి శుభోదయ :**
శామీర్‌పేట మండల విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్ (ఏఈ)గా కె. విజయ్‌కుమార్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు మేడ్చల్ జిల్లా గుండ్రంపోచంపల్లి విద్యుత్ విభాగంలో విధులు నిర్వహించిన ఆయన, ఇన్‌చార్జి ఏఈగా శామీర్‌పేటకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తామని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ నిలిపివేయాల్సి వచ్చినా వినియోగదారులకు ముందస్తుగా మర్యాదపూర్వకంగా సమాచారం అందజేసే విధానాన్ని పాటిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని విజయ్‌కుమార్ తెలిపారు.4ఎస్ ఎమ్ పి టి 2 శామీర్ పేట



విద్యుత్ ఏ ఈ గా కె. విజయకుమార్ పదవి బాధ్యతలు స్వీకారణ

## షాద్‌నగర్ చౌరస్తా రోడ్డు విస్తరణకు వెంటనే శ్రీకారం చుట్టాలి

**షాద్ నగర్, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ జాతీయ బీసీ సేన నాయకులు ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, తహసీల్దార్ నాగయ్య, ఆర్ అండ్ బీ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ), మున్సిపల్ కమిషనర్ సునీత, మున్సిపల్ చైర్మన్ అగనూరు బస్వంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ, షాద్‌నగర్ ప్రధాన చౌరస్తాలో వాహనాల రాకపోకలు రోజురోజుకు పెరుగుతున్నాయని, దీంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రద్దీ కారణంగా ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టాలని, అవసరమైన నిధులు విడుదల చేసి పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు చౌరస్తా రోడ్డు విస్తరణకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ అనుమతులు మరియు అవసరమైన పరిపాలనా ప్రక్రియలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రంగారెడ్డి జిల్లా ప్రధాన



కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గిరిబాబు, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కే. సరస్వతి, పలువురు బీసీ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి... మంచి జీవితమే ముద్దు"

### - విద్యార్థులకు కేశంపేట సీఐ నరహరి పిలుపు

**కేశంపేట, నేటి శుభోదయ :**
కేశంపేట మండలంలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మాదక ద్రవ్యాల నివారణ – విద్యార్థుల పాత్ర" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కేశంపేట పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ నరహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, డయాజెపామ్, కొకైన్ వంటి మత్తు పదార్థాలతో పాటు ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. "డ్రగ్స్ వద్దు... మంచి జీవితమే ముద్దు" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టాలని కోరారు. విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గురువులు బోధించే పాఠాలను శ్రద్ధగా అభ్యసించి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు సీఐ నరహరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ ఆసీఫ్, అధ్యాపకులు లక్ష్మీరాజ్, నారాయణ, నాగయ్య, మల్లేశ్,







సదానంద గౌడ్, ధృవ్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్, తిరుపతయ్య, పోలీస్ సిబ్బంది శివకుమార్ రెడ్డి, శివుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా నిధులు జమ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
రైతు భరోసా వానాకాలం 2026 కు గాను 6 ఎకరాల వరకు నియోజకవర్గాల వారీగా జమ అయిన రైతు భరోసా మొత్తం వివరాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు. ఖమ్మం 17729 మంది రైతులకు గాను 19.06 కోట్లు, సత్తుపల్లి 81485 మంది రైతులకు గాను 81.92 కోట్లు, పాలేరు 76,628 మంది రైతులకు గాను 74.02 కోట్లు, మధిర 85,803 మంది రైతులకు గాను 86.36 కోట్లు, వైరా 62,657 మంది రైతులకు గాను 71.06 కోట్లు. ఇల్లందు 1203 మంది రైతులకు గాను 1.04కోట్లు, మొత్తం ఖమ్మం జిల్లాలో 3,25,505 మంది రైతులకు గాను 333.46 కోట్లు జమ చేయడం జరిగింది అని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు.

## దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం - ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి , డాక్టర్ శ్రీహరి, పుష్ప నగేష్, లాడే మల్లేశం, లాడే బాలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

## సర్వజ్ఞ విద్యా సంస్థలో ఘనంగా వనమహోత్సవం నిర్వహణ




**ఖమ్మం, నేటి శుభోదయ :**
పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సర్వజ్ఞ విద్యా సంస్థలో వనమహోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి వివిధ రకాల నీడనిచ్చే, ఫలవృక్షాలు, ఔషధ మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని దాని సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "నేటి మొక్కలే రేపటి జీవనాధారం. పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. ప్రకృతిని రక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలం" అని అన్నారు.సంస్థ డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ అందరిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వనమహోత్సవాన్ని విజయవంతం చేశారు

## ప్రజా విప్లవ గాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు ఘన నివాళి



**ఖమ్మం,, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు లెనిన్ నగర్ అరుణోదయ నాగన్న పార్థిక దేహాన్నికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు . ప్రజా సాంస్కృతిక ఉద్యమం పట్ల ఆయనకున్న నిబద్ధత చాలా గొప్పదని ఆయన మరణం బహుజనులకు తీరని లోటని పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్న మహనీయుడని ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం ఆయన ఆటపాటలతో సమాజాన్ని మేల్కొల్పి పేదవాడి గుండెలో వెలుగై నిలిచారని అన్నారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బొబ్బిలి భరత్ చంద్ర , బానోతు భద్రు నాయక్ , అనిల్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రత్యేక నమోదు శిబిరం విజయవంతం



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగర 6వ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా కొల్లిపాక ఫంక్షన్ హాల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ బిఎల్ఏ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అర్హులైన ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారం నింపడంలో సహాయం అందించారు.శిబిరానికి వచ్చిన ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ఫారమ్‌లను సక్రమంగా నింపించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 ఎస్ఐఆర్ ఫారమ్‌లు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు పార్టీ నాయకులు, బిఎల్ఏ లకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్హులైన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ఫారమ్‌లను పూర్తి చేయించాలని, ఇంకా ఫారమ్‌లు నింపని వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి

### - మండల వ్యవసాయ అధికారిణి డా. నవ్య



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగర 6వ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా కొల్లిపాక ఫంక్షన్ హాల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ బిఎల్ఏ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అర్హులైన ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారం నింపడంలో సహాయం అందించారు. శిబిరానికి వచ్చిన ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ఫారమ్‌లను సక్రమంగా నింపించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 ఎస్ఐఆర్ ఫారమ్‌లు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు పార్టీ నాయకులు, బిఎల్ఏ లకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్హులైన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ఫారమ్‌లను పూర్తి చేయించాలని, ఇంకా ఫారమ్‌లు నింపని వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.

# రేషన్ దందా 'వీరప్పన్'ల పై చర్యలు శూన్యమే

- పేదల బియ్యానికి రెక్కలు, పెద్దల జేబులకు నోట్లు
- ఖమ్మం ఉమ్మడి జిల్లాలో జిల్లాల్లో విచ్చలవిడిగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా
- మండలాల వారీగా మాఫియా నెట్‌వర్క్, కేసులు నమోదైనా తగ్గని దందా
- 6ఏ కేసులే ఎందుకు...? - పిడి యాక్ట్ ఎందుకు కాదు...? - ప్రక్షాళనతోనైనా మార్పు వస్తుందా?




**ఖమ్మం, నేటి శుభోదయ :**

ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు రూపాయికే అందిస్తున్న పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యం అక్రమార్కుల చేతుల్లో బంగారు గనిగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో రేషన్ బియ్యం సేకరణ, నిల్వ, పాలిషింగ్, అక్రమ రవాణా, ఇతర రాష్ట్రాలకు తరలింపు వరకు ఒక పద్ధతి ప్రకారం నడుస్తున్న వ్యవస్థపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకానికి ఉద్దేశించిన ధాన్యం పేదల కడుపు నింపాల్సింది పోయి అక్రమ వ్యాపారుల ఆస్తులు పెంచుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**మండలాల వారీగా మాఫియా నెట్‌వర్క్**

వివిధ మండలాలను భాగాలుగా పంచుకుని దళారుల ద్వారా కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది రేషన్ డీలర్లు కూడా ఈ అక్రమ వ్యవస్థలో భాగమై నేరుగా మాఫియాకు బియ్యం విక్రయిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. ముందస్తు అడ్వాన్సులు, నెలవారీ ఒప్పందాలతో భారీ ఎత్తున బియ్యం సేకరించి ప్రైవేట్ గోదాములకు తరలిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**రైస్ మిల్లుల్లో పాలిషింగ్, కొత్త సంచుల్లో ప్యాకింగ్**

సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రైవేట్ రైస్ మిల్లుల్లో నిల్వ ఉంచి పాలిషింగ్ చేసి, కొత్త సంచుల్లో నింపి సాధారణ బియ్యంలా మార్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతరం లారీలు, డీసీఎంలు, కంటైనర్ వాహనాల ద్వారా ఇతర రాష్ట్రాలకు, అలాగే కాకినాడ పోర్టు వైపు తరలిస్తున్నట్లు సమాచారం.

**రేషన్ బియ్యం ప్రయాణం ఇలా**

లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దళారుల ద్వారా భారీగా సేకరణ చేస్తున్నారు. ప్రైవేట్ గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. రైస్ మిల్లుల్లో పాలిషింగ్, కొత్త సంచుల్లో ప్యాకింగ్ చేసి లారీలు, కంటైనర్ల ద్వారా ఇతర రాష్ట్రాలు, పోర్టులకు రవాణా చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవస్థ ముందస్తు ప్రణాళికతో సాగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎస్కార్ట్ వాహనాలతో అక్రమ రవాణా?**

టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ తనిఖీలను తప్పించుకునేందుకు ప్రధాన వాహనం ముందు టూ వీలర్‌ను ఎస్కార్ట్‌గా పంపుతున్నారనే సమాచారం ఉంది. తనిఖీలు కనిపిస్తే వెంటనే మార్గం మార్చడం లేదా సురక్షిత ప్రదేశాల్లో వాహనాలను నిలిపివేయడం జరుగుతోందని చెబుతున్నారు.

**కేసులు నమోదైనా తగ్గని అక్రమ రవాణా**

అప్పుడప్పుడు విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ అధికారులు సోదాలు నిర్వహించి రేషన్ బియ్యం నిల్వలను, వాహనాలను స్వాధీనం చేసుకుని 6ఏ కేసులు నమోదు చేస్తున్నప్పటికీ అక్రమ రవాణా మాత్రం కొనసాగుతుందనే విమర్శలు ఉన్నాయి. పెద్ద స్థాయి నిర్వాహకులపై కఠిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

**కొత్త ముఠాల ఎంట్రీ?**

రేషన్ మాఫియాలో కొత్త మధ్యవర్తులు ప్రవేశించి సెటిల్మెంట్లు, లావాదేవీల పేరుతో వ్యవహారాలు నడుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. ఇప్పటికే వేళ్లూనుకున్న నెట్‌వర్క్‌లో కొత్త సమీకరణలు చోటుచేసుకుంటున్నాయనే చర్చ జరుగుతోంది.

**అధికారులపై ప్రశ్నలు**

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సివిల్ సప్లై, విజిలెన్స్, స్థానిక యంత్రాంగం మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు, మీడియా కథనాలు వచ్చినప్పుడు మాత్రమే చర్యలు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా చిన్న వాహనాలపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ అసలు సూత్రధారుల వరకు దర్యాప్తు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**ప్రక్షాళనతో మార్పు వస్తుందా?**

రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి ప్రభావం ఎంత మేర కనిపిస్తుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. మాఫియా మూలాలను గుర్తించి, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం, డీలర్ వ్యవస్థపై సమగ్ర పర్యవేక్షణ, గోదాములు–రైస్ మిల్లులపై నిరంతర తనిఖీలు నిర్వహించినప్పుడే ఈ అక్రమ వ్యవస్థకు చెక్ పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**6ఏ కేసులే ఎందుకు...? పిడి యాక్ట్ ఎందుకు కాదు...?**

రేషన్ బియ్యం అక్రమ రవాణాలో టన్నుల కొద్దీ బియ్యం, లారీలు, గోదాములు పట్టుబడుతున్నప్పటికీ, ఎక్కువగా 6ఏ కేసుల నమోదుతోనే వ్యవహారం ముగుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. భారీ స్థాయిలో ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా తరలిస్తూ, సంఘటిత నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) యాక్ట్ వంటి కఠిన చట్టాలను ఎందుకు ప్రయోగించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ రవాణాలో పదేపదే పట్టుబడుతున్న వ్యక్తులు, నిర్వాహకులపై కూడా సాధారణ కేసులకే పరిమితం కావడంతో, వారు బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ అదే దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో "అసలు సూత్రధారులపై పిడి యాక్ట్ నమోదు చేస్తేనే రేషన్ మాఫియాకు నిజమైన అడ్డుకట్ట పడుతుంది" అనే అభిప్రాయం ప్రజల నుంచి, సామాజిక వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం, పేదల ఆహార భద్రతకు ముప్పు, సంఘటిత నేరాలుగా ఆరోపణలు ఉన్నప్పటికీ, సంబంధిత అధికార యంత్రాంగం ఇప్పటి వరకు పిడి యాక్ట్ అమలుపై ఎందుకు ముందుకు రావడం లేదనే ప్రశ్నకు సమాధానం రావాల్సి ఉంది. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడికి వెళ్తోంది? అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? తరచూ కేసులు నమోదవుతున్నా దందా ఎందుకు ఆగడం లేదు? సంబంధిత శాఖల పర్యవేక్షణలో లోపాలున్నాయా? ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళన ఫలిస్తుందా? అనేది మాత్రం ప్రశ్నార్థకం అని చెప్పక తప్పదు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి సీతక్క, ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,పంచాయతీరాజ్,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డితో కలిసి నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అధ్యక్షతన రూ.6.56 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ పనుల్లో మార్కెట్ కమిటీ నిర్వహణ,ఆధునిక షెడ్ల నిర్మాణం,రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.... "రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" అనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడటం లేదని అన్నారు.రైతు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తూ,వారికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,ప్రజాప్రతినిధులు,రైతులు చేసిన ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని,అందుకే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.రైతులు,కార్మికులు,సామాన్య ప్రజల సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించిన మంత్రి,ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు.ముఖ్యమంత్రి కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తేనని,రైతుల కష్టాలు ప్రత్యక్షంగా తెలిసిన నాయకత్వం రాష్ట్రాన్ని నడిపిస్తోందని చెప్పారు.ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రభుత్వం విని పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని,"మీకోసమే మేము ఉన్నాం" అనే భావనతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండడం అభినందనీయమని కొనియాడారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ....మంత్రి సీతక్క రాకతో పాటు వానమ్మ కూడా రావడం రైతులకు శుభసూచకమని అన్నారు.గత పాలనలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లను కూడా నియమించకుండా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతూ మార్కెట్ యార్డులను బలోపేతం చేస్తోందన్నారు.కార్మిక సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని,వ్యవసాయ మార్కెట్లలో ఆధునిక వసతులు కల్పించి రైతులకు మరింత భరోసా కల్పిస్తామని తెలిపారు.రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.రూ.6.56 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మరింత ఆధునికంగా రూపుదిద్దుకుని రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు,కార్మిక,సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు,నియోజకవర్గ,జిల్లా నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో ఘనంగా దొడ్డి కొమరయ్య 80వ జయంతి వేడుకలు



**షాద్ నగర్, నేటి శుభోదయ :** నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ జయంతి వేడుకలను ఏన్కూర్ మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, విప్లవ జోహార్లు అర్పిస్తూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ(ఎం) ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వర రావు మాట్లాడారు. భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీరోచిత పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపిన ధైర్యం, చేసిన త్యాగం అజరామరమైనవని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం కొమరయ్య సాగించిన వీరోచిత పోరాటాలను, సాధించిన విజయాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని, శ్రామిక వర్గాల హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కదంతొక్కాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోత్ బాలాజీ, సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, మాజీ ఎంపీటీసీ భూక్య లక్ష్మా, ఇటికాల లెనిన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్ నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్ కె. శ్రీనివాస్





**వనపర్తి, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలోని బీసీ కాలనీల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను మండల తహసీల్దార్ కె. శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని వేగవంతం చేయాలని, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ శాతం తక్కువగా ఉన్నందున ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, నిర్ణీత గడువులోగా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.విధులకు సకాలంలో హాజరుకాని పెద్దమారూర్ జీపీఓపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ తనిఖీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, బీఎల్ఓలు బి. గోవిందమ్మ, కె. గోవిందమ్మ, లొంక అరుణ, జీపీఓలు విజయ్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు ఎస్బీఐ మేనేజర్ జగన్‌కు ఘనంగా వీడ్కోలు



**ఏన్కూరు, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ జగన్ శనివారం బదిలీపై రిలీవ్ అవుతున్న సందర్భంగా ఆయనకు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలనుసేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులుఈ వీడ్కోలు సభలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు , స్థానిక నాయకులు మాట్లాడుతూ.. మేనేజర్ జగన్ తన పదవీ కాలంలో ఏన్కూరు మండల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు, చిన్న వ్యాపారులకు ఎనలేని సేవలందించారని కొనియాడారు.రైతులకు చేదోడుగా బ్యాంకుకు వచ్చే సామాన్య ప్రజలతో ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తూ, పంట రుణాల మంజూరులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాప్రతినిధులు, పత్రిక జర్నలిస్టులు, బ్యాంకు సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు



**చింతూరు, నేటి శుభోదయ :** అల్లూరి సీతారామరాజు 130 వ జయంతి వేడుకలు చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా అల్లూరి చిత్ర పటానికి ప్రిన్సిపాల్ రమేష్ బాబు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటీష్ వారితో పోరాడి అశువులు బాసిన మన్నెం వీరుడు అని, అల్లూరి సీతారామరాజు ని ఎన్నటికీ గుర్తు పెట్టుకొనే బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని అల్లూరి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అధ్యాపకులు దుర్గా ప్రసాద్,అర్థశాస్త్రం అధ్యాపకులు అప్పల నాయుడు,బోటనీ అధ్యాపకులు రాము,ఆంగ్లం అధ్యాపకులు చంద్ర శేఖర్,మాథ్స్ అధ్యాపకులు శివ,తెలుగు అధ్యాపకురాలు సుశీల,సివిక్స్ అధ్యాపకులు సూర్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు తక్షణమే ప్రభుత్వం భద్రత కల్పించాలి

**- మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి**




**వనపర్తి, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ టి.సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మాజీ ఐపీఎస్ అధికారి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కు ప్రభుత్వం వెంటనే తగిన భద్రతను పునరుద్ధరించాలని కక్ష సాధింపు చర్యలో భాగంగా భద్రతను తగ్గించడం ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరికి నిదర్శనం అని ఈ సందర్భంగా అన్నారు. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎలాంటి హాని జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని చిన్నంబావి మండల మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంను హెచ్చరించారు. దేశానికి ఎన్నో సంవత్సరాలు నిజాయితీగా సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారికి భద్రత తగ్గించడం దుర్మార్గమని ఆందోళనకరమని ప్రజా సమస్యలపై నిరంతరం తన గొంతు వినిపిస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రత విషయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నిస్వార్థంగా వ్యవహరించాలని కోరారు. ఆయన కు భద్రతను తక్షణమే పునరుద్ధరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చిన్నంబావి మండల మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

# ఫారెన్సిక్ సైన్స్ పై న్యాయవా-దులకు అవగాహన సదస్సు




**ఖమ్మం లీగల్, నేటి శుభోదయ :**
జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు బార్ అసోసియేషన్ హాల్ నందు ప్రొబీ ఫారెన్సీ ల్యాబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఫారెన్సిక్ సైన్స్ పై న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు ప్రారంభిస్తూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సైబర్ క్రైమ్ లు పెరుగుతున్నాయని అలాగే ఏ ఐ ఆధారిత టెక్నాలజీ పెరుగుతున్న దృష్ట్యా న్యాయవాదులు రాబోయే రోజుల్లో ఎదుర్కొనే సమస్యలను ఇలాంటి సెమినార్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎడ్లపల్లి రమేష్ జనరల్ సెక్రెటరీ కొప్పుల రవికుమార్ వైస్ ప్రెసిడెంట్ ఇతర ఈసీ మెంబర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబీ పారెన్సిక్ ల్యాబ్ ఫౌండర్ మరియు డైరెక్టర్ ఎర్రగొల్ల మురళి పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎక్స్పర్ట్ ఒపీనియన్, ఫింగర్ ప్రింట్స్, పోస్టుమార్టం ఇతర అంశములపై న్యాయవాదులకు వివరిస్తూ అవగాహన కల్పించారు.

# నేటి నుంచి పాపికొండలు యాత్ర ప్రారంభం



**ఖమ్మం, నేటి శుభోదయ :**
భద్రతా కారణాల దృష్ట్యా జూన్ చివరి వారంలో నిలిచిపోయిన పాపికొండలు బోటింగ్ విహారయాత్రకు అధికారులు మళ్లీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇవాళ్టి నుంచి రాజమండ్రి పుష్కర ఘాట్‌తో పాటు భద్రాచలం నుంచి యాత్ర ప్రారంభం కానుంది. టికెట్ ధర పెద్దలకు రూ.1250, పిల్లలకు (5 నుంచి 10 ఏళ్లు) రూ.1050 వరకు ఉంది. గండిపోచమ్మ ఆలయం, పాపికొండలు, పేరంటాలపల్లి ఆశ్రమం వరకు యాత్ర ఉంటుంది.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



**ఇబ్రహీంపట్నం , నేటి శుభోదయ :**
ఇబ్రహీంపట్నం పట్టణ కేద్దంలో హెల్మెట్ ధరించి ప్రాణాల్ని కాపాడు కోవాలని బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మేన్ బూడిద రాం రెడ్డి వెయ్యి మందికి ఉచిత హెల్మెట్ లను పంపిణీ చేసారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని శాస్త్ర గార్డెన్స్ లోని నియోజక వర్గ వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతుదిగా ఐపీఎస్ శివ ఉపాధ్యాయ హాజరయ్యారు. వాహనదారులు బైక్ ల ప్రయాణించే సమయం లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ , సీటు బెల్టు ను ధరించాలని, కుటుంబానికి అండగా ఉండాలని ఐపీఎస్ సూచించారు. బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ గంజాయి , డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని , విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని వారికి అండగా ఉంటామని , విద్యార్థులకు సూచించారు.

# సర్వజ్ఞ విద్యా సంస్థలో ఘనంగా వనమహోత్సవం నిర్వహణ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సర్వజ్ఞ విద్యాసంస్థలో వనమహోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి వివిధ రకాల నీడనిచ్చే, ఫలవృక్షాలు, ఔషధ మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని దాని సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "నేటి మొక్కలే రేపటి జీవనాధారం. పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. ప్రకృతిని రక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలం" అని అన్నారు.సంస్థ డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, సామాజిక బాధ్యత,




పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ అందరిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వనమహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ నేతలకు పాలేరు అభివృద్ధి కనిపించటం లేదని, బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొడాలి గోవిందరావు సవాల్ విసిరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అభివృద్ధిని చూసి తట్టుకోలేక మంత్రి శ్రీనివాసరెడ్డి పై అవాకులు, చేవాకులు పేలుతున్నారన్నారు. సొంత మండలం లోనే హద్దులు తెలియని నాయకులు మంత్రి పై విమర్శలు చేయటం సిగ్గుచేటు అన్నారు. పాలేరు లో కనివిని ఎరగని రీతిలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ కనుమరుగు కావటం ఖాయమని పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసున్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాలేరు ఎప్పటికీ కాంగ్రెస్ కంచుకోట అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, రాయపూడి నవీన్, దోసపాటి శేఖర్, చిలకబత్తిని వీరబాబు, కైలాసపువెంకటేష్, కడియాల నరేష్, సర్పంచ్ లు కట్టెకోల నాగార్జున, కుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసు ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు

**షాద్నగర్, నేటి శుభోదయ :**
షాద్‌నగర్ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు మరియు ఐఫోన్-17 ఎయిర్ మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసుల వివరాల ప్రకారం.. జూన్ 22 రాత్రి సాయిబాలాజీ టౌన్‌షిప్‌లోని యెన్నం వీరేందర్ రెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి దుండగులు 18 తులాల బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. దొంగిలించిన ఆస్తిని ఇద్దరు నిందితులు పంచుకున్నట్లు, తన వాటాగా వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి వచ్చిన డబ్బులో రూ.76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్-17 ఎయిర్ కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు.నిందితుడి వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసు, మూడు బంగారు నెక్లెస్‌లు (8.5 తులాలు), ఐదు జతల బంగారు చెవిపోగులు (2.5 తులాలు), ఐఫోన్-17 ఎయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వస్తుండగా షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర నాయక్, కానిస్టేబుళ్లు





కరుణాకర్, సంతోష్, జాకీర్, మోహన్ లాల్, రాజు, రఫీతో పాటు సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బంది ప్రవీణ్, రాజుల సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. వారి ప్రతిభను గుర్తించి తగిన రివార్డులు అందజేయనున్నట్లు డీసీపీ వెల్లడించారు..

# ఖమ్మం జిల్లాలో చురుగ్గా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుగ్గా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించడం ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం ఈ ప్రక్రియ లో చేస్తారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందన్నారు. అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 1460 మంది బూత్ లెవల్ అధికారులు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 98.82 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు 11.85 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. స్వీకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని తెలిపారు.ఓటర్లకు సహకరించడానికి మునిసిపల్, మండల కేంద్రాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. సహాయక కేంద్రాల



బాధ్యులు ప్రజల సందేహాలు తీర్చడంతోపాటు, ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహకరిస్తారని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నట్లు అన్నారు.ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అరుణోదయ నాగన్నకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ విప్లవ నివాళి



**నిజామాబాద్, నేటి శుభోదయ :** ప్రజా గాయకుడు,పీడిత ప్రజల గొంతుక అరుణోదయ నాగన్నకు నిజామాబాద్ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)ఆధ్వర్యంలో నాగన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) అర్బన్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. విప్లవ గాయకుడు అరుణోదయ నాగన్న శుక్రవారం ఖమ్మంలో అనారోగ్యంతో మృతి చెందాడన్నారు.కామ్రేడ్ నాగన్న 50 సంవత్సరాల విప్లవ జీవితంలో ఎన్నో ప్రజా పాటలు రాసి,పాడి అరుణోదయను తన ఇంటిపేరుగా చేసుకున్నారన్నారు.ఎమర్జెన్సీ నాటినుండి తెలంగాణ ఉద్యమం వరకు తన పాటల జైత్రయాత్ర కొనసాగిందన్నారు.తన జీవితాన్ని కార్మిక,కర్షక,విద్యార్థి,ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితం చేశారని కొనియాడారు.సామాజిక న్యాయం,సమానత్వం,దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొంటూ,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు.ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నిజామాబాద్ జిల్లా నాయకులు ఎం.వెంకన్న,డి. రాజేశ్వర్,సాయి రెడ్డి, కిషన్, లింగం, గంగాధర్, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి అల్గోట్ రవీందర్,ప్రజా కళాకారుడు సిర్ప లింగం,అరుణోదయ జిల్లా నాయకులు గంగాధర్,సంతోష్,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అల్గోట్ సంధ్యారాణి,మానస,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్,జిల్లా సహాయ కార్యదర్శి అల్గోట్ సృజన్,జిల్లా నాయకులు మణితేజ,శ్రీశాంత్ పాల్గొన్నారు.

# మంచాల మండలం వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
మంచాల మండలం వివిధ గ్రామాల్లో పర్యటించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికి శాలువలతో ఘనంగా సన్మానిం చారు అనంతరం నోముల గ్రామంలోని సహకార సంఘం భవనంలో ఏర్పాటుచేసిన ఎరువుల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు మంచాల మండల కేంద్రంలో రైతులకు బోర్లమోటార్లు పంపిణీ చేశారు ఆరుట్ల గ్రామంలో మంచాల వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ని ర్మించిన కూరగాయల మార్కెట్ ను ప్రారంభోత్సవం రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసు కున్నారు ఆరుట్ల గ్రామంలో సిసి.రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు బోడకొండ గ్రామంలో స హకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చే శారు రంగాపూర్ బాలికల గురుకుల వసతి గృహంలో తరగతి గదులు శంకుస్థాపన ఎల్లమ్మతం డా ఆంబోతుతండా లోయపల్లి గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థా పనలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ని యోజకవర్గంలోని అన్ని గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోప్రభుత్వంపాలన కొనసాగిస్తుంది అని అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అన్నిమౌలిక వసతు లతో అభివృద్ధి చేస్తాను అని అన్నారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి కాం గ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎద్మనరేందర్ రెడ్డి మంచాల మాజీ ఎంపీపీ రాష్ట్ర మ హిళా కాంగ్రెస్ కార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ నోముల మాజీ ఎంపీటీసీ జ యనాదం మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శో భా కుమార్ మంచాల సొసైటీ డైరెక్టర్లు జెనిగే వెంకటేష్ వింజమూరి రాంరెడ్డి పంది రమేష్ యాద య్య సత్యనారాయణ వేణుగోపాల్ రావు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్ కొర్రపాండు నాయక్ మాజీ సర్పంచ్ లు సుంకరి పండరీనాథ్ గౌడ్ ఆనంగల్ల యాదయ్య మిద్దె శ్రీ నివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బా లరాజ్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం నోముల గ్రామశాఖ అధ్యక్షుడు పల్లాటి రవి మంచాల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ లోయపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మాధగోని శి వశంకర్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర జోన్ 2 డి.ఐ.జి పరిధిలోని అధికారులతో సమీక్షా సమావేశం






**నిజామాబాద్, నేటి శుభోదయ :** శనివారం నిజామాబాదు జిల్లాలో బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాదు,నిర్మల్,ఆదిలాబాద్,జగిత్యాల జిల్లా స్థాయి అధికారులతో డి.ఐ.జి జోన్ 2 బాసర ఆర్.భాస్కరన్ ఐపీఎస్ నిజామాబాదు పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ యందు "సమీక్షా సమావేశం" నిర్వహించిన్నారు.ముందుగా పోలీస్ గెస్ట్ హౌస్ యందు డీఐజీ జోన్ 2 బాసర భాస్కరన్,ఐపీఎస్.కి నిజామాబాద్,నిర్మల్,అదిలాబాద్,జగిత్యాల జిల్లా అధికారులు పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించడం జరిగింది.అనంతరం డీఐజీ రేంజ్ పరిధిలోని జిల్లా పోలీసు అధికారులతో తొలి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేంజ్ పరిధిలోని జిల్లాల శాంతిభద్రతల పరిస్థితి,నేర నియంత్రణ,ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు,పెండింగ్ కేసుల దర్యాప్తు,మహిళలు,చిన్నారుల భద్రత,సైబర్ నేరాల నియంత్రణ,ట్రాఫిక్ నిర్వహణ,మాదక ద్రవ్యాల నిర్మూలన,కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు.సమావేశంలో జిల్లా వారీగా నమోదవుతున్న నేరాల తీరు,వాటి విచారణలో సాధించిన పురోగతి,నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు,వారెంట్ల అమలు,రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ,శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి,పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని,మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలు,వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉండే స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని డీఐజీ పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు,సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులు,యూనిట్ ఇన్‌చార్జ్‌లు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ జిల్లాలకు సంబంధించిన పనితీరు,నేర నియంత్రణ చర్యలు,ఎదురవుతున్న సమస్యలు,చేపట్టాల్సిన కార్యాచరణపై డీఐజీ కి వివరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల,ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,జగిత్యాల్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,అదనపు ఎస్పీలు,ఏసీపీలు,సిఐలు,రిజర్వ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కల్వకోల్ శివాలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్టలో అపశ్రుతి



**నాగర్ కర్నూలు, నేటి శుభోదయ :** గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ వాతావరణంలో జరిగింది. అయితే కొద్దిసేపటికి శివాలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం చేపడుతుండగా, రాతి ధ్వజస్తంభం హిటాచీతో పైకి లేపుతుండగా ఆకస్మాత్తుగా మధ్యలో విరిగిపోయింది. దీంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన బంధు మిత్రులు, భక్తులు ఈ హఠాత్ పరిణమానికి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే విరిగిపోయిన ధ్వజ స్తంభాన్ని తొలగించారు. అనంతరం గ్రామం బయట ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం దగ్గర కూడా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంతో పాటు బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.

# ఘనంగా వంగవీటి జయంతి వేడుకలు



**ఏన్కూరు, నేటి శుభోదయ :** ఘనంగా వంగవీటి మోహన్ రంగ జన్మదిన వేడుకలు ఏన్కూర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొవ్వూరు నాగేశ్వరరావు,గౌరవ అధ్యక్షుడు ఆవుల నర్సయ్య, ఉపాధ్యక్షుడు గిద్దగిరి సత్యనారాయణ, కోశాధికారి ముదిగొండ నాగేశ్వరరావు,ప్రచార కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు మారేపల్లి నరేంద్ర బాబు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**వనపర్తి, నేటి శుభోదయ :** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్–తపస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం చిన్నంబావి మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పీఆర్సీ నివేదికను వెంటనే విడుదల చేసి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన ఈ–కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే పెన్షనర్లకు రావాల్సిన ప్రయోజనాలు, కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు, జీవో–190 అమలు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు, సీపీఎస్ రద్దు, గురుకుల, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కోసం నిధులు విడుదల చేయడంతో పాటు ఉపాధ్యాయుల వార్షిక పదోన్నతులు, బదిలీల క్యాలెండర్‌ను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.సంబంధిత అధికారులకు పలుమార్లు వినతులు సమర్పించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ లకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు తపస్ సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్. భరత్ కుమార్, ఆర్. శివుడు, పి. మణ్యెంకొండ, వి. శ్రీలక్ష్మి , పి. పవన్ కుమార్, ఎ. శివరాముడు, కె. చంద్రశేఖర్, ఓ. కరుణాకర్, కె. నరేందర్, వి. అనిత, బి.వి. సాయి జ్యోత్స్న, ఆర్. సంజీవ్, ఆర్. శ్యామలీల దేవి, రాఘవేంద్ర, జి. మధు, స్వామి లోకనాథ్, వెంకటస్వామి, సి. అనూష, పి. షబానా బేగం, ఎస్. పుష్పవతమ్మ, బి. కవిత, రత్నయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620